కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 2 నవంబర్ 2025 | 16 పేజీలు









## క్వారీ మాటున మైనింగ్

2లో

మైనర్ పేరుతో మేజర్ మినరల్స్ దోపిడి

జీవ వైవిధ్యం లేకపోతే వినాశమే

కరీంనగర్ ఎడారిగా మారనుందా..!

నాకే గనుక చేతులు, నోరు ఉండి ఉంటే మనిషి నా ఒంటిని తకేవాడ.. గుండెలు పగిలేలా రోధించక పోదున.. ఈ బాధ మనిషి అవేదన కాదు.. ఏదో కట్టు కథ అంతాకన్న కాదు.. ఇది ప్రకృతి,పర్యావరణ ఆక్రందన... కొండ,గుట్టలను పిండిగా చేసి,చెరువులు,కుంటలు, భూగర్భ జలాల ఇంకిపోయెట్టుగా మార్చి పచ్చని పల్లెలు, పట్టణాలను కరవు కోరల్లోకి నెట్టేస్తూ ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న గ్రానైట్ మాఫియా ఉదంతం... జీవ వైవిధ్యంలో వస్తున్న మార్పులపై వార్త అందిస్తున్న పరిశోధనాత్మక కథనం...

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:

## పంట నష్ట అంచనాలేవి.?

2లో

కొట్టుకుపోయిన ధాన్యం మాటేంటి

మొలకెత్తిన ధాన్యం కొంటారా, కోనరా .. వరి చేనులో నిలిచిన వర్షపు నీరు .. నష్టపోయిన పొలాలను పరిశీలించని వ్యవసాయాధికారులు

రైతులకు అందుబాటులో లేని వైనం



కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త: మొంథా తుపాన్ రైతులను నిండా ముంచింది. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో ఆరుగాలం శ్రమించిన పంటను నీళ్లపాలు చేసింది. పంట చేతికొచ్చే దశలో తుఫాన్ రూపంలో తన్నుకూపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యమంతా తడిపి ముద్దచేసింది. కొంత ధాన్యంను వరదలో కొట్టుకు పోయింది.ఇంకా కోయని పంటలన్నీ నేలరాల్చి,పత్తి పంటకు సైతం అపార నష్టం తెచ్చిపెట్టింది. తుఫాన్ వచ్చి ఇంత నష్టం తెచ్చిన తుఫాన్ బాధిత రైతులను భరోసా ఇచ్చేందుకు, నష్టపోయిన పంటలను అంచనా వేసేందుకు వ్యవసాయాధికారులు పత్తా లేకుండా పోయారు. కండ్లముందే దెబ్బతిన్న పంటలు, తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీటిదార ఆగడం లేదు. ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయమని రైతులు వాపోతున్నారు.


## ఆహార కల్తీ లీలలు

ఫుడ్ సేఫ్టీ అధికారి నిద్రలోనే!

ప్రజల ప్రాణాలు గాలికొదిలిన సిబ్బంది

సిరిసిల్లలో కల్తీ రాజ్యం - ఎక్కడ తనిఖీలు?

సిరిసిల్ల, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార కల్తీ ఆందోళనకర స్థాయికి చేరింది. పాలు, కాఫీ పొడి, మసాలాలు, పప్పులు వంటి నిత్యవసర సరుకులు కల్తీ బారిన పడి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి. కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాణ్యత లేని పదార్థాలను మిళితం చేసి తక్కువ ధరకు విక్రయిస్తుండగా, వాటిని వినియోగిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతు న్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఉన్నా తనిఖీల పేరుతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులపై తనిఖీలు చేపట్టినప్పుడు కూడా వారిని ప్రోత్సహించే విధంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



2లో

# పంట నష్ట అంచనాలేవి.?

**కొట్టుకుపోయిన ధాన్యం మాటేంటి**

**మొలకేత్తిన ధాన్యం కొంటారా, కోనరా**

**వరి చేనులో నిలిచిన వర్షపు నీరు**

**నష్టపోయిన పొలాలను పరిశీలించని వ్యవసాయాధికారులు**

**రైతులకు అందుబాటులో లేని వైనం**

**కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:** మొంథా తుపాన్ రైతులను నిండా ముంచింది. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో ఆరుగాలం శ్రమించిన పంటను నీళ్లపాలు చేసింది. పంట చేతికొచ్చే దశలో తుఫాన్ రూపంలో తన్నుకూపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యమంతా తడిపి ముద్దచేసింది. కొంత ధాన్యంను వరదలో కొట్టు కు పోయింది.ఇంకా కోయని పంటలన్నీ నేలరాల్చి,పత్తి పంటకు సైతం అపార నష్టం తెచ్చిపెట్టింది. తుఫాన్ వచ్చి ఇంత నష్టం తెచ్చిన తుఫాన్ బాధిత రైతులను భరోసా ఇచ్చేందుకు, నష్టపోయిన పంటలను అంచనా వేసేందుకు వ్యవసాయాధికారులు పత్తా లేకుండా పోయారు. కండ్లముందే దెబ్బతిన్న పంటలు, తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీటిదార ఆగడం లేదు. ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. కోనరావుపేట మండలంలో ప్రధానంగా వరి పంట పై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తుంటారు.నిమ్మపల్లి, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, కనగర్తి, కోనరావుపేట, ఎగ్లాస్ పూర్, శివంగాలపల్లి, మల్కాపేట, ధర్మారం, సుద్దాల లో వరి పంట సాగు అధికంగా ఉంటుంది. ఈ సీజన్ లో మండలంలో 17 వేల హెకటార్లు సాగు చేయగా, జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ ఖరీఫ్ లో దిగుబడి అంచనా 4.54 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందనే అంచనా అధికారులు వేశారు.ఇప్పటికి 234 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా 96 కొనుగోలు కేంద్రాల్లో 8718 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేపట్టారు. ఎన్నో కష్టాలకు ఓర్చి పండించుకున్న ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు ఉండగా 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక వేశారు. ఇందులో ఐకేపీ ద్వారా



150 కేంద్రాలు, సింగల్ విండోల ద్వారా 14 కేంద్రాలు. డీసీఎంఎస్ ద్వారా ఒకటి, మెప్మా, ద్వారా 7 కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయించి బుధవారం వరకు జిల్లాలో 234 కేంద్రాలు ప్రారంబించారు. ఇందులో ఐకేపీ ద్వారా 151 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 72 కేంద్రాలు, డీసీఎంఎస్ ద్వారా ఒకటి, మెప్మా ద్వారా 7 కేంద్రాలు ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటివరకు 96 కేంద్రాల ద్వారా 1718 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. జిల్లా వ్యాప్తంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం ఆరబోసుకొని ఎప్పుడు కాంట వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. తుపాన్ ప్రభావంతో వరి కోతలు నిలిచిపోగా కొనుగోలు కేంద్రాల వద్ద అరబోసుకున్న దాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సాగులో 2.34 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు అందులో ప్రధానంగా వరి 1.84 ఎకరాలు, పత్తి 46385 ఎకరాల్లో సాగు చేశారు. తుపాన్ ప్రభావంతో వరి, పత్తి పంట దెబ్బతినడంతో ఈసారి కూడా దిగుబడి తగ్గి పూర్తి గా నష్ట పోయారు. రెండు రోజులుగా కేంద్రాల్లో తడిసిన ధాన్యం అరబెట్టు కోవడం, కొట్టు కు పోయిన ధాన్యం కోసం దిగాలు చెందుతున్నారు. ఈ ఆకాల వర్షానికి నష్ట పోయిన రైతు లకు ప్రభుత్వం పరంగా వచ్చే పరిహారం అందించడం లో ముఖ్య భూమిక పోషించాల్సిన వ్యవసాయ అధికారులు నిరక్ష్యంల్లి వహిస్తున్నారు. ఇప్పటికైనా పంట నష్టాలను అంచనా వేసి, బాధిత రైతులను ఆదుకోవాలని వ్యవసాయ అధికారులను కోరుతున్నారు.

### ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి

తుఫాన్ లో పంట నష్ట పోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50 వేల పరిహారం వెంటనే అందించాలి. కేంద్రాల్లో తడిసిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేపట్టి, డబ్బులు వెంటనే రైతు ఖాతాల్లో జమా చేయాలి.

**మిర్యాల్కార్ బాలాజీ, బీజేపీ మండలాధ్యక్షుడు**

# ఆహార కల్తీ లీలలు

**ఫుడ్ సేఫ్టీ అధికారి నిద్రలోనే!.. ప్రజల ప్రాణాలు గాలికొదిలిన సిబ్బంది.. సిరిసిల్లలో కల్తీ రాజ్యం – ఎక్కడ తనిఖీలు?**

**సిరిసిల్ల, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార కల్తీ ఆందోళనకర స్థాయికి చేరింది. పాలు, కాఫీ పొడి, మసాలాలు, పప్పులు వంటి నిత్యవసర సరుకులు కల్తీ బారిన పడి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాణ్యత లేని పదార్థాలను మిళితం చేసి తక్కువ ధరకు విక్రయిస్తుండగా, వాటిని వినియోగిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఉన్నా తనిఖీల పేరుతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులపై తనిఖీలు చేపట్టినప్పుడు కూడా వారిని ప్రోత్స హించే విధంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల ప్రాణాలను గాలికొదిలినట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయంలో ఉన్న ఫుడ్ సేఫ్టీ విభాగం కార్యాలయం జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఆఫీసు కేటాయించారు.కానీ ఎప్పటికప్పుడు తలుపులు మూసే ఉన్నట్టు ఉంటుంది.ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ప్రజలు అధికారులు లేకపోవడంతో వెనుతిరిగి రావలసి వస్తుంది.ఫోన్ చేసినా 'ఫీల్డ్‌లో ఉన్నాం' అనే సమాధానం మాత్రమే వస్తుంది.ప్రతిరోజూ మార్కెట్లలో కల్తీ ఆహార పదార్థాలు బహిరంగంగా అమ్ముడవుతున్నా, ఇప్పటివరకు పెద్దగా తనిఖీలు నిర్వహించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి వ్యాపార ప్రయోజనాలకే మోకరిల్లుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు కళ్లెదురుగా జరుగుతున్న కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక కల్తీ లీలలు ఇలాగే కొనసాగుతాయా అనేది చూడాలి.



# క్వారీ మాటున మైనింగ్

మొదటిపేజీ తరువాయి

### జీవవైవిధ్యం వినాశమే

జీవ వైవిధ్యం దెబ్బతింటే పర్యావరణానికే ముప్పు ఏర్పడుతుంది. జీవుల మధ్య ఆహారగొలుసు దెబ్బతిని ప్రాణులన్నింటికీ ప్రమాదం వాటిల్లుతుంది. భూమిపై ఆహారపంటలు, ఫలాలు, ఔషధాలు ఇచ్చే దాదాపు 90 శాతం మొక్కలకు కీటకాలు, పక్షులు పరాగ సంపర్క సహకారాలుగా ఉంటాయి. మొక్కలు నశిస్తే వాటిమీద ఆధారపడిన జంతువులు నశిస్తాయి.పక్షులు నశిస్తే మొక్కలు పెరగడం,పంటలు పండటం ఆగిపోతుంది. అంతిమంగా ఏ జీవికైనా ఆహారోత్పత్తి దెబ్బతిని మనుషుల మనుగడకే ముప్పు వాటిల్లుతుంది.జీవ వైవిధ్యం పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి చాలా ముఖ్యం.స్వచ్ఛమైన గాలి, ఆహారం,నీరు, ఔషధాల వంటి అవసరమైన సహజ వనరులను అందిస్తుంది. జీవుల మనుగడకు, పర్యావరణ మార్పులకు అనుగుణంగా మారడానికి ఇది సహాయపడుతుంది. రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెత తెలిసిందే...అయితే ఇప్పుడు రాళ్ల సొమ్ము గ్రానైట్ మాఫియా పాలవుతుందని చెప్పక తప్పదు..కానీ అప్పుడైనా ఇప్పుడైనా రాళ్లగుట్టలు పగలగొట్టినప్పుడు ఇబ్బందులు పడ్డది సామాన్య ప్రజలే అని విషయం నమ్మక తప్పదు..చైనా దేశస్తులు సుమారు 2400 సంవత్సరాల క్రితమే 6వేల కిలోమీటర్ల పొడవున రెండు లారీలు సులువుగా పోగలిగే వెడల్పుతో 9 గజాల ఎత్తున ఉత్తర సరిహద్దులో రాళ్లతో పెద్దగోడ కట్టారు..ఆ గోడని కట్టేందుకు చైనాలోని వేలాది గుట్టలను ధ్వంసం చేశారు.దీంతో ఇప్పటికీ చైనా భూకంపాల ప్రమాదంలో ఉన్నట్లు సమాచారం.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా ఈ మధ్యకాలంలో భూమి కంపించినటువంటి సంఘటనలు లేకపోలేదు. భూకంపాల ముప్పును గమనించిన చైనా అక్కడ గుట్టల తవ్వకాలను నిలిపివేసి భారతదేశం నుంచి ఎగుమతి చేసుకుంటున్నా విషయం తెలిసిందే....ఒకవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో చెరువులు,కుంటలలో పూడికలు తీస్తూ మరోవైపు చెరువులకు నీటిని అందించే గుట్టలను పగలగొడుతూ విదేశాలకు తరలిస్తుండడం సామాన్యంగా కనబడే దృశ్యం.ఓవైపు చెరువులను బాగు చేస్తున్నాం అని చెప్తూనే వాటిలో నీరు చేరకుండా ప్రజలను నిండా ముంచుతున్నారు. గుట్టలు వాటి ఉపరితలంపై ఉండే చెట్లు వాతావరణం కారణంగా జిల్లాలో 600 నుంచి 1000 మిల్లీమీటర్ల వర్షపాతం పడుతుండేది. గుట్టపై కురిసిన వర్షం మొదట అక్కడే ఇంకిపోగా మిగిలిన నీరు సమీపంలోని చెరువులు, కుంటలు, వాగులు,వంకలకు తరలివెళ్తుంది.. దీంతో భూగర్భ జలాల నీటి నిల్వ శాతం క్రమేపి పెరుగుతూ వస్తుండేది. సాధారణంగా అరణ్యం,కొండలు, గుట్టలపై వన్యప్రాణులు నివసిస్తుండేవి.. గ్రానైట్ మాఫియా పుణ్యమా అని అవి అక్కడ బ్రతకలేక తినడానికి ఏమీ దొరకక పల్లెలు,పట్టణాల్లోకి వచ్చి చేరుతున్నాయి. జంతువులకు సహజంగా దొరికే ఆహారం కూడా గ్రానైట్ తవ్వకాల కారణంగా దొరకడం లేదు..అవి అన్ని జీవవైవిద్యం కలిగి ఉండి వాతావరణ సమతూకాన్ని కాపాడతాయి. గుట్టలు ఒకనాడు సహజ సిద్ధమైన పర్యాటక కేంద్రాలుగా ఉండేవి. నేడు అవి లేకుండా పోవడంతో జంతువులు అంతరించిపోతున్నాయి.

### రోగాల భారిన ప్రజలు:

గ్రానైట్ కటింగ్ మిషన్స్,గుట్టలను పగలగొట్టగా వచ్చే దుమ్ము ధూళితో బాధిత గ్రామాల ప్రజలు సిలికోసిస్ వ్యాధి బారిన పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.. అదేవిధంగా అందత్వంతో పాటు వివిధ రకాల వ్యాధుల బారిన ప్రజలు పడటమే కాదు జంతువులు కూడా రోగాల భారిన పడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ భాగం గుట్టల వల్లనే మిట్టపల్లాలు ఏర్పాడి వాటి ఆధారంగానే గొలుసు కట్టు చెరువులు కుంటలు కాకతీయ,ప్రాజెక్టులు నిజాం పాలనలో నిర్మించబడ్డాయి.

### క్వారీ మాటున మైనింగ్:....

కొండలు,గుట్టలు ఉపరితల భాగం లో తవ్వకాలు చేపట్టడంను క్వారిగా నిర్ధారించగా.. భూగర్భంలోకి తవ్వకాలు చేపట్టడాన్ని మైనింగ్ అంటారు. కానీ చాలా గ్రానైట్ సంస్థలు క్వారీ పేరిట మైనింగ్ చేపట్టిన....జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.. గుట్టను పూర్తిగా తొలగించి భూగర్భంలో కూడా గ్రానైట్ తవ్వకాలు జరిపిన కరీంనగర్ జిల్లా ఒద్యారం గ్రామంలో 1991 నుంచి నేటి వరకు ప్రతి ఏడాది భూగర్భ జలాలు తగ్గుతూ వస్తున్నాయి. ఇది జిల్లాలోని ఈ ఒక్క గ్రామానికే పరిమితం కాదు గ్రానైట్ ప్రభావిత ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కరీంనగర్ జిల్లా రాబోయే రోజుల్లో ఎడారిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు సైతం చెప్తున్నారు. జిల్లా ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి జిల్లాను ఎడారిగా మార్చే ప్రక్రియకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పర్యావరణ చట్టం, సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా ఆనాడు జిల్లాలో 550 గ్రానైట్ క్వారీలకు అధికారులు నిబంధనలను సడలించి అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణ లేకపోలేదు. అప్పటి నిబంధనల మేరకు ప్రజల ఆవాసాలకు, గుడులకు,బడులకు, నీటి వనరులకు,పంట పొలాలకు రెండు కిలోమీటర్ల దూరంలో క్వారీలు ఉండాలి అదేవిధంగా ప్రధానమైన రహదారులకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో క్వారీలు ఉండాలని చట్టం చెబుతుంది. ఈ నిబంధనను కూడా గతంలో సవరించి సుమారు 100 మీటర్లు దూరముగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో గ్రానైట్ తవ్వకాలు, అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. ఎగువ ప్రాంతాల నుండి దిగువ ప్రాంతాలకు వచ్చే భూగర్భ జలాలు అడుగంటాయి. మెట్ పల్లి, జగిత్యాల,కథలాపూర్, మల్యాల, పెగడపల్లి,గంగాధర, ధర్మపురి,గొల్లపెల్లి తో పాటు వివిధ మండలాల గుట్టల నుంచి వచ్చే భూగర్భ జలాలు అందక కోరుట్ల వాగు,పెద్దవాగు,రామడుగు వాగులు ఎండిపోతున్నాయి.


### ఆధ్యాత్మికత కనుమరుగు:.....

ఇటు భూగర్భ జలాలతో పాటు జిల్లాలోని కొన్ని గుట్టలపై దేవుళ్లను పూజించడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనాదిగా వస్తున్నటువంటి ఆచారం. బొమ్మల గుట్ట,వెదిరలోని మల్లన్న గుట్టలతోపాటు ఇతర కొండలను సైతం క్వారీలుగా మార్చారు.ఇంకా కొన్ని చోట్ల గుట్టలు మిగిలి ఉన్నాయంటే అక్కడ దేవుడు కొలువై ఉండటమే ప్రధాన కారణం... సంపదతోపాటు ఆధ్యాత్మికత కూడా జిల్లాలో కనుమరుగైపోతుండడం గమనార్హం...

### ఉపాధి కోల్పోతున్న ప్రజలు:....

గుట్టలు, కొండల ప్రాంతాల్లో అక్కడ సహజంగా దొరికే ఫలాలు అమ్ముకొని షెడ్యూల్ ట్రైబల్స్ జీవనం సాగించేవారు. ఈ తవ్వకాల మూలంగా వారు కూడా జీవనోపాధిని కోల్పోయారు. యాదవులు వారి జంతువులకు ఆహారం అందించే సహజసిద్ధమైన చెట్లను కోల్పోవాల్సి వచ్చింది..గ్రానైట్ కి అడ్డుగా ఉన్న చెట్లను నరివేయడంతో గౌడ్స్ వారి ఉపాధిని కోల్పోయినట్లు సమాచారం...గతంలో క్వారీల్లో ఉపయోగించిన పేలుడు పదార్థాల కారణంగా హుస్నాబాద్ ప్రాంతంలోని ఒక చెరువులో మూడు లక్షల చేపలు ఆనాడు చనిపోయినట్లు సమాచారం.అడవుల్లో సహసిద్ధంగా దొరికే న్యూటీషియన్ ఆహారం కూడా ప్రజలకు దొరకడం లేదు..గ్రానైట్ క్వారీల చుట్టూ పక్కల ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పోయిందని,భూగర్భ జలాలు అడుగంటూతున్నాయని రైతులు ఎన్నో సార్లు ఆందోళన చేపట్టారు...కానీ పాలకుల,అధికారుల పుణ్యమాని ఎక్కడైనా గ్రానైట్ మాఫియా దే పైచేయి గా నిలిచింది.. ఈ మధ్యకాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూమి కంపించినటువంటి ఘటనలు సంభవించింది కూడా పర్యావరణ సమతుల్యత లోపించడంతో పాటు కొండలు, గుట్టల తవ్వకాలు అక్కడ ఉపయోగించే పేలుడు పదార్థాలు అని విశేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రానైట్ మాఫియా చేసే విద్వంసం ఆపకపోతే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మరో ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని మేధావులు చర్చించుకుంటున్నారు..

### ఇక తవ్విందీ చాలు ఆపండి: ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత....



అభివృద్ధి పేరుతో చేసే విచ్చిన్నం ఆపండి. రాబోయే రోజుల్లో వచ్చే అనేక పర్యావరణ మార్పులు ఆపాలంటే ఇప్పటికైన గ్రానైట్ తవ్వకాలు ఆపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.. జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అనధికారిక గ్రానైట్ అక్రమ తవ్వకాలతో జరిగే నష్టం ఆపాలని అనేక పోరాటాలు,ప్రజలతో కలిసి చేపట్టాం.కోర్టులను కూడా ఆశ్రయించడం జరిగింది.. ప్రకృతి,పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

# అధిక వర్షాలకు నెలకొరిగిన వరి పంట

ప్రభుత్వ అధికారుల్లో చలనం లేదు

వ్యవసాయ, రెవెన్యూ శాఖ ల అధికారుల సమన్వయ లోపం

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:

అధిక వర్షాలతో వరి పంట నెలకొరిగింది అని, వడ్ల కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసింది అని అయినా ప్రభుత్వ అధికారుల్లో చలనం లేదని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి పోతారం గ్రామాలలో అధిక వర్షాలతో నేలకొరిగిన పంట పొలాలను వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు.పంట పొలం పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారుపంట నష్టపోయిన ఇప్పటికి ఫీల్డ్ విజిట్ చేయడం లేదని దీనితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారుజిల్లా అధికారులతో ఫోన్ లో మాట్లాడారు జిల్లాకలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ ) మీ స్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడం చూశాను అని అన్నారుకానీ గ్రామాలలో అధికారులు జిల్లా అధికారులు పరిశీలన చూసి కూడా గ్రామ స్థాయిలో ఎలాంటి చలనం లేదన్నారు అన్నారు దీనికి కారణం రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులలో సమన్వయం లేకపోవడమే అని అన్నారుప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తడిసిన ధాన్యం రంగు మారిన మొలకలెత్తిన రైతులకు నష్టం కాకూడదని కొంటామన్నారు నష్టపోయిన రైతులకు 10,000 రూపాయల నష్ట పరిహారం ఇస్తామని ప్రకటన చేసిన తర్వాత రైతులలో ఆత్మస్థైర్యం నెలకొంది అని అన్నారుకానీ అధికారుల వ్యవహార శైలితో ఆ నమ్మకం కలగడం లేదన్నారు అని అధికారులతో ఫోన్ లో అన్నారుఅనంతరం పత్రిక సమావేశంలో పాల్గొని . మాట్లాడుతూ...చాలా కష్టపడి రైతు పంట పండిస్తే చేతుకు వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలతోని చేతికి వచ్చిన పంట నేలకొరిగిపోవడం దాన్యం కల్లాల లోనే మొలకెత్తడం బాధాకరామని అన్నారుబట్టపల్లిలో దాదాపు 200 ఎకరాలు నెలకొరిగిపోయింది పంట కోయాలన్న ఆ పొలం పదన ఆరడానికి కనీసం వారం పైన పెట్టె పరిస్థితి ఉందన్నారుఎక్కడ కూడా హార్వెస్టర్ నడిచే పరిస్థితి లేదు దాదాపు ఒక ఎకరానికి 5,000 రూపాయలు హార్వెస్టర్ ఖర్చు వచ్చే పరిస్థితి ఉందన్నారుసగం పంట నేలకొరిగిపోయింది సగం పంట వచ్చింది కూడా ధాన్యం తడిసి మొలకెత్తడం జరిగిందన్నారుధాన్యం తడిసిన మొలకెత్తిన రంగు మారిన రైతుకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరింప చేయడం జరుగుతుందని పేర్కొన్నారుక్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆలోచన విధానానికి అనుగుణంగా రెవెన్యూ అధికార యంత్రాంగంలో చలనం





కనబడుతున్నట్లు కనబడట్లేదన్నారు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కొన్ని ఫీల్డ్ విజిట్ చేశారన్నారుజిల్లా కలెక్టర్ ప్రతి ఫీల్డ్ విజిట్ చేయడం సాధ్యం కాదు కలెక్టర్ ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు అంటే ఇతర రెవెన్యూ అధికారులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారుసారంగాపూర్ మండల ఎమ్మార్వో తో మాట్లాడితే వారిలో కదలిక ఉన్నట్టు కనబడలేదన్నారు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ సమన్వయంతోని ప్రకృతి వైపరీత్యాలలో రైతాంగాన్ని ఆదుకోవడమే గాని ప్రజానీకాన్ని ఆదుకోవడంలో ప్రధాన పాత్ర రెవెన్యూ అధికార యంత్రాంగానికి ఉంటుందన్నారునేలకొరిగిన పంటల పరిశీలన వివరాల నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తే ప్రభుత్వం నుండి మనకు వచ్చే సహాయం వస్తుందన్నారుఅధికారులలో అలసత్వం పనికిరాదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది కేంద్ర ప్రభుత్వం కూడా తోడు నిలవాలి 18 క్వింటాళ్ల పరిమితి తోని రైతు కొంత అయోమయానికి గురవుతున్నారన్నారుమొక్కజొన్న సేకరణ పాస్ బుక్ ఆదరంగా కొనుగోలు చేయండన్నారు విక్రయదారుని తంబు తీసుకోవాలి లేదు అంటే వీఆర్వో సర్టిఫికెట్ తీసుకోవాలి అందరు రైతులు స్థానికంగా అందుబాటులో ఉండే అవకాశం లేదన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండ్రా రాంచంద్రా రెడ్డి, నాయకులు కొక్కు గంగారాం, శేఖర్, మల్యాల శ్రీనివాస్, బేర మహేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

వేములవాడ టౌన్, ప్రభాతవా

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారుఇందులో10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా,ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష,2500 రూపాయల జరిమాన,ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమన మరో 49 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా 8 మందికి 2500 జరిమానా విధించినట్లు టౌన్ సిఐ తెలిపారు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.

### ఆర్టీసీ బస్సు టూ వీలర్ ఢీకొని యువతికి తీవ్ర గాయాలు

మల్యాల, ప్రభాతవార్త





మల్యాల మండల కేంద్రం నుండి తాటిపల్లి వెళ్లేదారిలోని సాయిబాబా గుడి సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో స్కూటీ నడిపిస్తున్న యువతి తలకు తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, తాటిపల్లి గ్రామానికి చెందిన పెంచాలా శృతి (19) ఎలక్ట్రిక్ టు వీలర్ బైక్ పై తాటిపల్లి నుండి అల్పాహారానికై మల్యాల కు వచ్చి తిరిగి వెళుతుండగా, సాయిబాబా గుడి సమీపం లో ఎదురుగా వస్తున్న జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం ఆ జాగ్రత్తగా నడిపి చార్జింగ్ టూ వీలర్ ను ఢీకొట్టగా శృతి తల వెనుక భాగంలో తీవ్ర రక్తం రావడం జరిగింది వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా జగిత్యాల ఆస్పత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో, మెరుగైన చికిత్స కోసంఅక్కడి నుండి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, శృతి తండ్రి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

### మున్నూరుకాపు ఐక్యతను చాటుదాం

అధ్యక్షుడు బాలరాజు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



మున్నూరుకాపుల ఐక్యతను చాటేందుకు సభ్యత్వ నమోదు కార్య క్రమం విజవంతం చేయాలనీ మున్నూరుకాపు మండల సంఘం అధ్య క్షులు కచ్చకాయల బాల రాజు పిలుపునిచ్చారు. శనివారం మం దలంలోని మంగళ్లపల్లి లో ఆయన ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.అయన మాట్లాడుతూ కులగణన జరిగే సమయంలో మున్నూరుకాపులు పాల్గొన్నక పోవడం తో 5 శాతం జనాబా తక్కువ వచ్చిందని, దీనితో మనకు రావాల్సిన రిజర్వేషన్ లో నష్ట పోతున్నామని ఆవేద న వ్యక్తం చేశారు. మంగళపల్లి మున్నూరుకాపు అధ్యక్షులు వెలిశాల రెడ్డి పటేల్, వెలిశాల శ్రీనివాస్, బాధ వేణి నరసయ్య,బాధవేణి నారాయణ, కొమిరెడ్డి అంజయ్య, సాగర్ల రాజిరెడ్డి పటేల్,అవురం నరసయ్య,మాజీ సర్పంచ్లు ఉప్పుల నరసయ్య,ఉప్పుల శ్రీనివాస్,బాధ వేణి బాలరాజు, ఆవురం సురేష్, ఎర్ర మల్లయ్య,బాధ వేణి మురళి,బాధ వేణి శేఖర్, వెలిశాల చంద్రమోళి,సాసాల సురేష్, ఉప్పుల పర్శరాములు, ఉప్పుల మల్లేశం, కొమిరెడ్డి దశరథం, ఉప్పుల నాగరాజు,వెలిశాల నరసయ్య, ఉప్పుల మహేష్, కులసభ్యులు పాల్గొన్నారు.

### ఆత్మహత్య

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రశాంత్ నగర్కు చెందిన దాసరి రాజ్కుమార్ (36) పురు గుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు వన్టౌన్ ఎస్ఐ పి.రాజయ్య తెలిపారు. రాజ్కుమార్ ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో రాజకుమార్ భార్య దాసరి స్రవంతి తన మామ అయిన చంద్రయ్యకు ఫోన్ చేసి రాజకుమార్ ఇంట్లో బెడ్ మీద పడి ఉన్నాడని, అతని వద్ద నుంచి పురుగుల మందు వాసన వస్తున్నదని, శ్వాస ఆడటం లేదని, ఆసుపత్రికి తీసుకు వెళుతున్నామని తెలుపగా, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అతను చనిపోయాడని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఈ మేరకు మృతుని తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

### విద్యార్థులకు స్టడీ చేర్స్,రైటింగ్ ప్యాడ్స్ అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శనివారం రోజున జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నేవూరి కరుణాకర్ ఎస్. ఏ (తెలుగు) రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారి తండ్రి జ్ఞాప కార్థం కీర్తిశేషులు నేవూరి చంద్రయ్య పేరిట మా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 6000/ రూ,, విలువచేసే స్టడీ చేర్స్,రైటింగ్ ప్యాడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు నేవూరి కరుణాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### హైనా దాడిలో పాడి లేగదూడ మృత్యువాత

వాచిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గోనెల సుమన్ కుమార్ అనే రైతుకు చెందిన పాడి లేగదూడ హైనా దాడిలో శుక్రవారం రోజున చనిపోయినట్లు రైతు ప్రభాత వార్తకు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే పశువుల పాక లో లేగ దూడను ఉంచి ఇంటికి వచ్చానని, శనివారం రోజున ఉదయం వెళ్లి చూసే సరికి లేగ దూడ చనిపోయి ఉన్నదని గొల్లుమన్నాడు. లేగ దూడ మరణించిన ఆనవాళ్లు చూస్తే హైనా దాడిగా ఉన్నట్లు తెలిపాడు. లేగ దూడ మరణించిన సమాచారం పశు వైద్యాధికారికి, అటవీ శాఖ అధికారులకు అందించినట్లు తెలిపాడు.

### ఉన్నత పాఠశాలలో 6 నుంచి విద్యాబోధన పరిశీలించాలి

కోయ శ్రీ హర్ష

హైస్కూల్ ప్యానెల్ ఉపాధ్యాయులకు శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో హై స్కూల్ ఉపాధ్యాయ ప్యానల్ మెంబర్స్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతులను పరిశీలించేందుకు 30 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను 30 మంది ఉపాధ్యాయులు తనిఖీ చేసి తరగతి గదులలో బోధన పద్ధతులను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని, ఆ నివేదిక ఆధారంగా ఉన్నత తరగతులలో బోధన అంశాల పట్ల ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పిఎం షేక్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని, ఆర్థిక మంత్రి, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో ని కోరుట్ల, మెట్ పల్లి మున్సి పాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.37.40 కోట్ల నిధులు విడుదల చేసిందని మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ తెలిపారు. శనివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు స్థానిక పాత బస్టాండ్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన నిధులు తామంటే తాము విడుదల చేయించామని కాంగ్రెస్, బిఆర్ఎస్, సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని తెలిపారు. ఈ నిధులు నీటి అవసరాలు, శానిటేషన్,ఇతర కొత్త పనుల కోసం మున్సిపల్ అధికారులు వినియోగించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, కుడుకాల రఘు, సుంకేట విజయ్, బొడ్ల నగేష్, జంగుల అనిల్ గౌడ్, మర్రి నంద కిషోర్, జెట్టి రూపేష్, తల్లోజీ భాస్కర్, రమేష్ యాదవ్ తోకల సత్యనారాయణ, గోపిడి జలంధర్, కలిగోట శ్రీకాంత్, బీమానతి విజయ్, క్రాంతి కిరణ్, సుతారి భూ మారెడ్డి, మాదస్తూ శ్రీనివాస్, మొగిలిపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను శనివారం బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల పవన్, గంగోని సురేష్, భాస నర్సింగారావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని పలు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం శనివారం నిర్వహించారు. పొలాన పరిశోధన స్థానం జెజియల్ 24423 రకాన్ని సాగుచేసిన దాసరి రాములు వరి పొలాన్ని సందర్శించి క్షేత్ర దినోత్సవం ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములు జెజియల్ 24423 రకం బాగుందని దిగుబడి వస్తుందని తెలిపారు. తన తోటి రైతు సోదరులకు ఈ రకాన్ని కోసిన తరువాత ఇస్తానని, తన పొలములోనే యాసంగికి సాగుచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. పి. స్పందన, డా. కే. స్వాతి,యన్. సుమలత, వై. స్వాతి,శాస్త్రవేత్తలు, ఏ. ఓ. నాగమణి,ఏ. ఇ. ఓ. నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కలిసి కట్టుగా పోరాడితేనే యాదవ హక్కుల సాధన సాధ్యమైతుంది

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



యాదవులందరం కలిసి కట్టుగా పోరాడితేనే న్యాయంగా యాదవులకు దక్కాల్సి న హక్కుల సాధన సాధ్య మైతుందని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సంఘ జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు కడ భూమయ్య యాదవ్, కోల కిషన్ యాదవ్, దానవేణి మల్లేష్ యాదవ్ మాధం మహేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన పోరాటం చేయాలన్నారు. అనంతరం మండలంలోని పైడి మడుగు గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 81 మంది సభ్యత్వం తీసుకోగ, జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందజేశారు. అనంతరం ఇంచార్జిలుగా నరాల రాజశేఖర్, కొండవేణి దేవయ్యలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో..పైడి మడుగు యాదవ సంఘాల పెద్దమనుషులు కొండవేణి దేవయ్య, అంగ దేవయ్య, బోయిని వెంకటేష్, కొండవేణి నరేందర్, అంగ మల్లేష్,కొండవేణి మల్లేష్, రెడ్డి, సబ్బినవేని తిరుపతి, కొండవేణి భూమ రాజం,బోయిని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..




## ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ, మండల శాఖ,భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారం లో భాగంగా ఇండియన్ ఆర్మీ !! ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వాక్యాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా ఉండి ఆపరేషన్ సింధూర్ పై అర్థ రహిత వాక్యాలు చేయడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్ట పెల్లి సాగర్, మండల అధ్యక్షుడు పంచిరి విజయ్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధావేణి మహేష్, మాజీ కౌన్సిలర్ మదవేణి నరేష్, పెండం గణేష్, జిల్లా సీనియర్ నాయకులు తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, మాసం ప్రసాద్,ఉపాధ్యక్షులు ఉరుమల్ల నరేష్ గిన్నెలా అశోక్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదిగే మహేష్ పట్టణ ప్రెసిడెంట్ సాయి చందు, గోపు ప్రశాంత్,బీజేవైఎం నాయకులు శేఖర్, సంతోష్ రెడ్డి నవీన్, సాయి, వెంకటేష్, బీజేపీ పట్టణ శాఖ !! బీజేవైఎం సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జీర్ష్ స్వచ్ఛంద సంస్థ సేవలు చిరస్మరణీయం

మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి



**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామంలో శనివారం రోజు జీర్ష్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉచిత సేవలు వినియోగించుకున్నారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జీర్ష్ స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న కార్యక్రమాలు అత్యంత చిరస్మరణీయమని, గత 18 సంవత్సరాలుగా సంస్థ ఛైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి, శిబిరాలను ఏర్పాటు చేస్తూ మారుమూల ప్రాంతాలలోని నిరుపేదలకు సేవలు అందిస్తున్నందుకు తీరును అభినందించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో శ్రీ వేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్ ప్రశాంత్ కుమార్ సుమారు 150 మందికి బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంజునాథ దంత వైద్యశాల డాక్టర్ చెక్కపల్లి రాజశేఖర్ సుమారు 130 మందికి దంత వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా బ్రస్సులు, పేస్టులు, మందులు పంపిణీ చేశారు. అలాగే ఆశ పిల్లల హాస్పిటల్ డాక్టర్ దురుశెట్టి శ్రీకాంత్ సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మొత్తం సుమారుగా 380 మందికి పైగా గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జీర్ష్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ పూర్ణిమ, స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ లహరిక మారుతి గౌడ్, బందెల గంగాధర్, వెంకట చారి, సుమలత, గ్రామీణ వైద్యులు డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ టెస్టులు చేస్తే కఠిన చర్యలు

-- అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:** గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని, సమాజంలో లింగ వివక్షత లేకుండా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో భేటీ పడావో బేటి బచావో లింగ నిర్ధారణ చట్టం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మన రాష్ట్రంలో మహిళల శాతం చాలా తక్కువగా ఉందని, పురుషులతో పోలిస్తే స్త్రీలు జననాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని ప్రజలలో అవగాహన పెరగాలని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులకంటే ఎక్కువగా రాణిస్తున్నారని, లింగ భేదం లేకుండా సమానత్వం పాటించాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పిసిపిఎన్డీటి చట్టాన్ని కట్టుదిట్టంగా జిల్లాల్లో అమలు చేస్తున్నామని, లింగ నిర్ధారణ చట్టం ప్రకారం ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసి ఆడపిల్లని చెప్పి అబార్షన్ కి పాటుపడితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు అందరూ డిఆర్పి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ సన జవేరియా మాట్లాడుతూ పిసిపిఎన్డీటి చట్టాన్ని పాటించని స్కానింగ్ సెంటర్లను ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ మధుకర్, డాక్టర్ తులసిదాస్, ఏసిడిపిఓ ప్రవళిక, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీలత, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సంపత్, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఏ. పద్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

-- చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన

పిల్లలకు వచ్చే ఎలాంటి ఆపదనైనా పరిష్కరించడానికి అవసరమైన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పట్ల శనివారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 1098 పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గన పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. తిరుమల, ఆసియా, ఈశ్వర్ రెడ్డి, నందం, సానిటరి ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సుధీర్, సోషల్ వర్కర్ రమేష్, కేసు వర్కర్స్ సాయి కిరణ్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. కాగా అనంతరం ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.



## నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు కోసం సర్వే

ప్రభాత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చెరుకూరు, చింతూరు, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ఏఈ అర్షద్ అహ్మద్ సమక్షంలో శనివారం సర్వే నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ ఇప్పించి వారిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పాఠశాల విద్యాశాఖ,పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు.అందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పిహెచ్ చెల్పూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.గణేష్ , టీజీఎంఎస్ రుక్మాపూర్ నుండి 9వ తరగతి చదువుతున్న యం.డి. అర్ఫా సిద్దికా , టీజీఎంఎస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సహ్రస , టీజీఎంఎస్ పోచంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సంజనారెడ్డి తమ యొక్క టెడ్ టాక్స్ తో అందరిని ఆకట్టుకున్నారు.



పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న జి.అన్విత, యన్.జైత్రిక , ఏ.శ్రీవిద్య , పి.శృతి మైత్రేయ, యం.వర్ష, పదవ తరగతి చదువుతున్న పి.సమీక్ష లు ఆసక్తికరమైన అంశాలతో మాట్లాడుతూ సభికులందరినీ ఆలోచింప చేశారు.కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు.పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లా డుతూ పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటివరకు వందకు పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం సంతోషంగా ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొం డయ్య, కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎం.ఈ.ఓలు ఏనుగు ప్రభాకర్ రావు, ఆనందం, కృష్ణ గోపాల్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పంచాయతీ కార్యదర్శి స్టేటస్ వైరల్

సీఎం,ప్రభుత్వ విప్‌ల ఫోటోలు

చందుర్తి,సెప్టెంబర్ 01: ప్రభాతవార్త .

చందుర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ఫోటో క్యాప్షన్ చేస్తూ విమర్శల వ్యంగ్యాస్త్రాలను సంబంధించిన పోస్టు సోషల్ మీడియాలో శనివారం ఉదయం నుంచి దుమారం లేపుతుంది. హైదరాబాద్ లో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామి వద్ద పూజలు పాల్గొన్న క్రింద కూర్చున్న సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ల ఫోటోలను స్టేటస్ గా పెట్టి "రాజ్యాంగం నిన్ను పైన కూర్చోబెడితే, మత గ్రంథం నిన్ను క్రింద కూర్చోబెట్టిందంటూ విమర్శల వస్త్రాలను విసిరారు. అంతేకాకుండా స్టేటస్ పోస్ట్ చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అయింది.దీంతో ఒక వర్గం మనోభావాలు దెబ్బ తినేలా కార్యదర్శి వ్యవహరిస్తున్నారని కొందరు, అధికార పార్టీ నాయకులు మందలించిన క్రమంలో ఆ పంచాయతీ కార్యదర్శి స్టేటస్ ను డిలీట్ చేశారు. అప్పటికే సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎంపీవో ప్రదీప్ ఈ స్టేటస్ పై ఆరా తీశారు.

# విద్యార్థులకు వాన కష్టాలు

కొనరావుపేట ప్రభాతవార్త .





బురద రోడ్డులో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేది ఎలా తల్లిదండ్రుల ఆందోళన కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లే ప్రధాన రోడ్డు వర్షం వస్తే చాలు విద్యార్థులకు పాఠశాల రోడ్డులో వెళ్లాలంటే బురజమయమై ఇబ్బందిగా మారింది పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పాఠశాల దారి మారలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు ఈ బురదలో తమ పిల్లలు నడవలేరని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తమ పిల్లలను దింపి వెళ్తున్నారు ఇకనైనా పాఠశాలలకు వెళ్లే దారిని బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# ఎంఎస్ఎంఈకై ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, మహిళా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) కోసం ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, వెండర్ మీట్‌లను నిర్వహించారు. భవిష్యత్ వృద్ధికి దారితీసే సుస్థిర వ్యాపార అవకాశాలు అనే అంశంపై ఈ కార్యక్రమం సాగింది.ఈ సమావేశానికి ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిఎంలు, విభాగాధిపతులు, విజిలెన్స్, సేఫ్టీ అధికారులతోపాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ) కరీంనగర్ ప్రతినిధి సి.మల్లేష్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసి) జోనల్ జిఎం వి.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ఓ హైదరాబాద్ అధిపతి ఎస్.సురేష్ ప్రత్యక్షంగా హాజరై ప్రసంగించారు. ఎంఎస్ఎంఈ (డిఎఫ్ఓ) హైదరాబాదు అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుమతి ఆన్‌లైన్ ద్వారా మాట్లాడారు. కార్యక్రమం ప్రారంభంలో వెండర్ల నమోదు అనంతరం ఎన్టీపీసీ గీత ఆలపించారు. అనంతరం సిఅండ్ఎం విభాగాధిపతి రాకేష్ ఆనంద్ స్వాగత ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా చందన్‌కుమార్ సమంత మాట్లాడుతూ భద్రత, నాణ్యత, సమయపాలన ఎన్టీపీసీ అగ్ర ప్రాధాన్యం ఇస్తుందని, గవర్నమెంట్ ఈ మార్కెట్ ప్లేస్ వల్ల కొనుగోళ్లు విస్తారంగా పెరిగాయని, ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకొస్తుండటాన్ని అభినందించారు. ఈ సమావేశంలో కాంట్రాక్టులు, కొనుగోలు విధానాలు, నిల్వల ప్రక్రియలపై పి.శివకుమార్ (డిజిఎం, సిఅండ్ఎం), అమన్ పాండే (సీనియర్ మేనేజర్, సిఅండ్ఎం) అందించిన ప్రజెంటేషన్లు ఆకట్టుకున్నాయి. రాయపూర్ నుంచి అబ్దుల్ హసీబ్ అన్సారీ (డిజిఎం, వెండర్ డెవలప్‌మెంట్ సెల్) వెండర్ ఎన్లిస్ట్మెంట్ పోర్టల్ గురించి వివరించారు. జిఇఎం ట్రైనర్ సాహిల్ శర్మ జిఇఎం రిజిస్ట్రేషన్, బిడ్ పార్టిసిపేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. తాజా పథకాలు, రిజిస్ట్రేషన్ విధానాలపై వి.సురేష్‌బాబు, ఎస్.సురేష్, ఎన్.సుమతి కీలక ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు.

# నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తికుంచాల సునీత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని, రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణితో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ,లి లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్‌రావును పరామర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , హరీష్ రావు నివాసం కోకాపేట్‌కి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్, తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి, ఆయనకు గౌరవ ప్రదమైన శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, "తన్నీరు సత్యనారాయణ రావు సాదాసీదా జీవితం గడిపిన, విలువలతో నిండిన మహనీయులు. ఆయన సద్గుణాలు, సామాజిక విలువలు అందరికీ ఆదర్శప్రాయమైనవి. ఇటువంటి వ్యక్తిని కోల్పోవడం కుటుంబానికే కాక సమాజానికీ తీరని లోటు," అని అన్నారు.అలాగే హరీష్ రావు ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగేందుకు ఆయన తండ్రి స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు జి. రాజేశం గౌడ్ , హరీష్ రావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# మోడల్ స్కూల్ విద్యార్థి అక్షయకు గోల్డ్ మెడల్

అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

**ఓదెల, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వేట్ లిఫ్టింగ్ అండర్ 19 విభాగంలో శుక్రవారం పోటీలను నిర్వహించగా ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అక్షయ తండ్రి గట్టయ్య తన ప్రతిభను కనబరిచి వేట్ లిఫ్టింగ్ పోటీలో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించింది వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ తెలిపారు జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించిన అక్షయను ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పిఈటి కుమారస్వామి ఉపాధ్యాయ బృందం శనివారం అభినందించినారు



## డయాబెటిక్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయాబెటిక్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన డయాబెటిక్ క్యాంపును క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో 30 రోజుల పాటు డయాబెటిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఇట్టి క్యాంపును పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి క్యాంపును మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంప్ వైద్య నిపుణులు భారతీరాణి, రాజ్ కుమార్ ల పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్, ఆంజనేయులు, దొంతుల పవన్, గంగుల పండిత్, రమేష్, క్లబ్ సభ్యులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు నిర్మించాలని కమిషనర్ కు వినతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణంలోని ఏడవ వార్డు హనుమాన్ నగర్, ఇస్లాంపుర ప్రాంతాలలో డ్రైనేజీలు లేక వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు ఇన్చార్జి జకీర్ శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు వనిత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జకీర్ మాట్లాడుతూ ఏడవ వార్డులో డ్రైనేజీల నిర్మాణం లేకపోవడం వల్ల మురికి నీరు ఎక్కడికక్కడే నిలువ ఉండడం వల్ల దోమలకు ఆవాసం గా మారి సిగ్నల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని అలాగే వార్డులో సీసీ రోడ్లు ధ్వంసం వల్ల వాహనదారులకు, మహిళలకు, చిన్న పిల్లలకు ఇబ్బందిగా మారిందని, ఇట్టి సమస్యలు తీర్చాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు కమిషనర్ ఈ మోహన్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోటుబుక్కుల పంపిణీ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులను శనివారం పంపిణీ చేశారు.హైదరాబాద్వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ సహకారంతో అడ్వకేట్ గడ్డం ప్రశాంత్ ,బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, గడ్డం దుర్గాప్రసాద్ లు విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో పాఠశాలల్లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల నుండి పాఠశాలను, విద్యార్థులను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి,శ్రీదేవి, పద్మలత, నాగన్న, జ్యోతి,భీమన్న, లక్ష్మి ,సొప్పరి శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని మేడిపల్లి,సతెక్కపల్లి గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శనివారం ప్రారంభించారు.ఈసందర్భంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ..కాంగ్రెసు ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.అలాగే రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,ఎంపిడిఓ సురేష్, ఏపీఎం గట్ల అశోక్,ఐకెపి సిబ్బంది,రైతులు,మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర రావు.**



**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త:** ఈ నెల 15 న నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకుని, విజయవంతం చేయాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు.ఈసందర్భంగా మెట్ పల్లి డివిజన్ పోలీసులతో శనివారం కోర్టు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. రాజీకి ఆస్కారం ఉన్న పలు క్రిమినల్ కేసుల్ని పోలీస్ స్టేషన్ల వారీగా గుర్తించి, వాటిని లోక్ అదాలత్ లో డిస్పో చేయడానికి ప్రతి స్టేషన్ హౌజ్ అధికారి కృషి చేయాలని కోరారు.ప్రతి లోక్ అదాలత్ లాగానే ఈసారీ కూడా మెట్ పల్లి కోర్టు పరిధిలో అత్యధిక కేసుల పరిష్కారం కోసం పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కె. పావని,మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి యన్. అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,డియస్పి రాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,సీఐ వి. అనిల్ కుమార్,ఎస్ ఐ లు పి. కిరణ్ కుమార్,యం. చిరంజీవి,ఎ. అనిల్,నవీన్,రాజు,శ్రీధర్, న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, మన్నె గంగాధర్, ద్యావని సత్యనారాయణ,కోర్టు డ్యూటీ పోలీసులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి ఎంపీడీఓ సురేష్ ను మండల బిఆర్ఎస్ నాయకులు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ను బిఆర్ఎస్ నాయకులు కోరినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పుల్ల జగన్,ఎల్ల చంద్రయ్య, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టిడిపి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్.**



**మల్లాపూర్,ప్రభాతవార్త:** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని,ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని టిడిపి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో తోపాటు గొర్రెపల్లి,వేంపల్లి, వెంకట్రావుపేట,సిరిపూర్ గ్రామాలలో శనివారం ఆయన పర్యటించి అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న,వరి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, రైతులకు అకాలంగా కురిసిన వర్షంతో రైతులకు తీవ్రంగా నష్టం కలిగిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోకపోతే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగ మారుతుందన్నారు.చేతికి వచ్చిన పంట నోటికి వచ్చే పరిస్థితి లేదని, వెంటనే వారికి నష్టపరిహారం విడుదల చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహదేవ్,షేక్ చందు,ఎండి సాదుల్లా, కాకర మాధవరెడ్డి, రాజశేఖర్,బోలే మారుతి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త :



మెట్ పల్లి గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో మెట్టుపల్లి పెద్ద చెరువు వద్ద గంగా మాత దేవాలయ లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ప్రారంభం జరిగింది. ఉదయం లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి గంగా మాత విగ్రహ ఊరేగింపుగా గంగా మాత ఆలయం వద్దకు పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో వెల్లి ప్రతిష్ట వద్దా ప్రత్యేక వేదమంత్రాలతో పుణ్యవచనం పంచగవ్య ప్రశం వాస్తు పూజ హోమం యాగశాల ప్రవేశం అఖండ దీపాస్తానం కుంకుమార్చన అగ్ని ప్రతిష్ట వాస్తు క్షేత్రపాలిక యోగి నవగ్రహ చతుర్లింగాలతో ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం నిర్వాహకులు మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని సోమవారం రోజు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, అన్నప్రసాదము కార్యక్రమం ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, కుడుముల సాయన్న,, మాన్కాల పోచయ్య, మగిడి సురేష్, ఆర్మూర్ గంగన్న, పారుపల్లి రమేష్, పరిమి లక్ష్మణ్, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ ఫారూక్ కు వినతిపత్రం అందించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి, మొక్క జొన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు మామిడి హరీష్, మండల నాయకులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు

## రైతులకు ధీర్ఘ కాలిక రుణాలు పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట సొసైటీ ఆధ్వర్యంలో 6గురు రైతులకు 36 లక్షల 50 వేల రూపాయల దీర్ఘకాలిక రుణాలు అందించినట్లు చైర్మన్ తిరుపతి రెడ్డి శనివారం తెలిపారు. ఏనుగుల హరికృష్ణకు 6 లక్షలు, జీడికంటి మోహన్ 6 లక్షలు, రెడ్డి కృపాకర్ రెడ్డికి 5 లక్షలు, రాచకొండ చంద్రయ్యకు 5 లక్షల 50 వేలు, మాంధాటి కొమురయ్యకు 6 లక్షలు, యాస చంద్రయ్యకు 8 లక్షలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఈ వో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంపై శనివారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ దేవరాజం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, అడ్వకేట్ తిరుపతి పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, కెరీర్ అవగాహన, సానుకూల దృక్పథం పెంపొందించేందుకు ప్రతి విద్యార్థి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన వల్లంపట్ల లత (54) భర్తం ఆనందం అనే మహిళ శనివారం ఉదయం చెరువులో పడి మృతి చెందింది. ఈ సంఘటనపై ఆమె కుమారుడు ప్రేమ్ కుమార్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... లత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుందని, దీంతో ఆమె మానసికంగా కలత చెంది ఉండవచ్చునని భావిస్తున్నామని, శనివారం ఉదయం 4:30 సమయంలో లత ఇంటి నుంచి వాకింగ్ కు వెళ్ళి చాలా సేపటికి తిరిగి రాకపోవడంతో వెతకగా లత మృతదేహం చెరువులో తేలియడడం గమనించడం జరిగిందని, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని, పోస్టుమార్టం కోసం పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తహశీల్దార్ కు వినతి పత్రం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ శనివారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్యకు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కోసిన పంటలు ఆరబోస్తే వర్షానికి కొట్టుకుపోయాయని, చాలాచోట్ల తడిసి ముద్దయ్యాయని, వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-- కమలాపూర్ లో....**

మొంథా తుఫాన్ కారణంగా తీవ్ర నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ జెడ్పీటీసి వలిగే సాంబారావు, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మండల



కాసం శ్రీనివాస్ రెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, నాయకులు పినికాశి అనిల్, దూది సుధీర్ రెడ్డి, పయ్యావుల బాలయ్య, కూనబోని పర్శరాములు పాల్గొన్నారు

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొంగోని సత్యనారాయణ కుమార్తె నిశిత ఇటీవలే ఎంబిబిఎస్ మొదటి ప్రయత్నంలోనే సీటు పొందిన సందర్భంగా శనివారం సన్మానించాం ఽ.స్పోర్ట్స్ క్లబ్ అధ్యకులు మామిడి రాజు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు కొయ్యడ రాజయ్య, నాగే ందర్, రమేష్, చంద్రం, భాస్కర్, మల్లయ్య, రాజయ్య, బాలయ్య, దేవయ్య, కొయ్యడ రాము, బండారి శ్రీనివాస్, ఒల్లాల రాజు, అంతటి శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి

**కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా హుజురాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్నాడని, జూబ్లీహిల్స్ లో దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తుఫాను కారణంగా నష్టపోయిన పలు ప్రాంతాలను ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ కు సంబంధించిన వ్యక్తులతో చిట్ చాట్ కార్యక్రమం పెట్టి, లేని వ్యక్తులను జూబ్లీహిల్స్ లో ఉన్నట్టుగా బోగస్ ప్రచారాలు చేస్తున్నాడని, ప్రచారం చేయాలి కానీ మరి రాజకీయాల్లో ఇంత దిగజారుడు రాజకీయం పనికిరాదని అన్నారు. జూబ్లీహిల్స్ లో యువత నవీన్ యాదవ్ కు మద్దతు ప్రకటిస్తూ ఆయన సోషల్ మీడియానే చెప్తుందని, ఇది చూసైన కౌశిక్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. హుజురాబాద్ వేదికగా చస్తా అని బ్లాక్ మెయిల్ రాజకీయాలు జూబ్లీహిల్స్ లో పని చేయవు అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, జెట్టి సారంగపాణి, చెరుపల్లి రతన్, నాసాని రాజు, సముద్రాల మొగిలి, ఆకినపల్లి రవీందర్, పెండ్యాల తిరుపతి రెడ్డి, రాంబాబు, రాజు, శ్రీకాంత్, రవి, మల్లయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.-- **వీణవంకలో....**

వీణవంక మండలంలో తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగి, తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా ఐటి కన్వీనర్ గొడుగు వినోద్, నేతలు లింగా రెడ్డి, ఉడుత కుమార్, కొండల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఎల్లగౌడ్, వెంకటేష్, స్వామి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## సి ఎం దిష్టి బొమ్మ దగ్ధం

.సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవాజ్జూబ్లీహిల్స్



ఎన్నికల ప్రచారంలో కేంద్ర ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటేనే నరనరానా దేశభక్తి భావం నింపుకున్న పార్టీ. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే పార్టీ అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సైనికుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, ల్యాగాల బాలయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు అంకారపు రాజు, ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దూడం సురేష్, నరసయ్య, మురళి, సూరం వినయ్, రజనీకాంత్, గాలి శ్రీనివాస్

## తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 01, ప్రభాతవార్త

ఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షి కంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ళ, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని జెఎన్ఎస్ గ్రౌండ్ లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్ - 19 విభాగంలో ఫెన్సింగ్ లో రాణించిన ఏ. సృజన్ కుమార్, నాగరాజు, బి. ప్రవళిక, డి. రుచిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. కాగా బి. ప్రవళిక ఫెన్సింగ్ తో పాటు రబ్బీ క్రీడలో కూడా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విజయం పట్ల పాఠశాల పిడి రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002 2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు.




మొదట కేటగిరి ఈ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి ఎ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి సి డి లను కేటగిరి ఎ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలోతెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శ రైతులు గల లక్ష్మీ పూర్ ఎస్ పి ఓ జిల్లా కే ఆదర్శంగా నిలిచిందని లక్ష్మీపూర్ సీడ్ ప్రాసెస్ కేంద్రం దాదాపు చివరి దశకు చేరిందని కొంత నిధుల సమస్య తో ఆలస్యం అవడంతో సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, మక్కలు మద్దతు ధర 2400 ఉన్నందున బ్రోకర్లను నమ్మి మోస పోవద్దని తెలిపారు రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నా జగిత్యాల నియోజకవర్గం లో అత్యధిక సామర్థ్యం గోదాంల ఏర్పాటు, మార్క్ ఫెడ్, ఎఫ్సిఐ ,వేర్ హౌస్ గోదాం ల తో యూరియా కొరత లేకుండా కృషి చేయటం జరిగిందని ఈ జి ఎస్ ద్వారా గోదాం లు ఏర్పాటు చేసుకోవాలని రైతులను ఎస్ పి ఓ సభ్యులను కోరారు. ఫెర్టిలైజర్, విత్తనాలు, ఎరువులు కూడా ఎస్ పి ఓద్వారా కొనుగోలు చేసి గోదాంలో నిల్వ చేసి అమ్మడం ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువుల రైతులకు లాభం కలుగుతుందని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని కొత్త కొత్త పంటల సాగు ఆలోచన చేయాలని, పండిన ధాన్యం మార్కెటింగ్ చేయటం ద్వారా నే రైతులకు లాభం కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మార్క్ ఛైర్మెన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ గంగన్న నాయకులు చెరుకు జాన్ బాల ముకుందం లక్ష్మణ్ మల్లారెడ్డి నారాయణ రెడ్డి సత్తిరెడ్డి చంద్ర రెడ్డి రాజిరెడ్డి రత్నాకర్ రెడ్డి రవి రాజేష్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మహిళ సంఘాల ఏర్పాటుపై అవగాహన

### దుర్గ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం రోజున సమావేశం నిర్వహించారు. అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఏడీఆర్డీఓ సునీత ప్రధాన అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కొత్త సంఘాల ఏర్పాటు, వృద్ధుల సంఘాలు, ప్రతిభావంతుల సంఘాలు, కిశోర బాలిక సంఘాల స్థాపన అవసరాన్ని వివరించారు. సమాజ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళా సంఘాల సబలీకరణ, వృద్ధులు, కిశోర బాలికల అభివృద్ధికి దోహదపడే మార్గదర్శక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏపీయం మల్లేశం, సీసీలు శ్రీనివాస్, వీరకుమార్, మరియా, కమలాకుమారి, స్వరూప, అకౌంటెంట్ సుకన్య, వివిధ గ్రామాల అధ్యక్షులు, సెర్ప్ సీనియర్ సిఆర్పీలు షహనా, రేణుక పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ అడ్డాను

### ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనిలో ఆటో స్టాండ్ అడ్డా ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఆటో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్ బస్ స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్ తొలిప్రేమ శ్రీనివాస్ చింత సుధీర్ రామగిరి రమేష్ స్వామి ఖలీల్ రాజు ఫజల్ అక్మల్ సలీం సోహెల్ లతీఫ్ ఫజల్ ఇమ్రాన్ శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ముందస్తు వ్యాధి నిర్ధారణతో

### ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

రాయికల్ ప్రభాతవార్త:



ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధిని వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, వాసం ప్రసాద్, కాటిపెల్లి రాంరెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మ కంటి నవీన్, పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసాలకు సంతోష్, ప్రణయ్, గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా , ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇన్చార్జి బొల్లారం దివాకర్, జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

**◆ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యత వివరించాలి**

**◆కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు(బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు) ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి,బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి,నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు క్లైమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్



వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లైమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందన్నారు.వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్గం పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు. గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక తహసీల్దార్ ను కలిసి శనివారం రోజున వినతి పత్రం అందజేసినట్లు బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలం లోని గ్రామాల లో పంట నష్ట పోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని, వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని బారి వర్షాలకు పాడి ఆవులు చనిపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని, రైతులకు ఒక్కో ఎకరాకు కనీసం ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్, పడాల శ్రీనివాస్, పెందోట రఘునాథ్, నడిగొట్టు కిరణ్, దొంత కర్ణకర్ సిద్ధెంకి అనిల్ నిమ్మ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తమ్మన వేణి అంజి యాదవ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ చెందిన తమ్మనవేణి అంజి యాదవ్ తెలంగాణా రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ తొలి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా అల్లు అర్జున్ హైదరాబాద్ లో కలిసి వేములవాడ రాజన్న స్వామి ప్రసాదం శాలువాతో సత్కరించడం జరిగింది. నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు తెలంగాణ రాష్ట్రంలోని సేవా కార్యక్రమాలు మరింత బలోపేతం చేసి ప్రతి ఒక్కరికి చేసే సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయో గపడే విధంగా చేస్తాము అని తెలిపారు.ఈ సందర్భంగా స్నేహితులు, మిత్ర బృందం అభినందనలు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతిపత్రం

**బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో**

శంకరపట్నం,ప్రభాతవార్త:



ఇటివల కురిసిన అకాల వర్షాలకు మండలంలో నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోని ప్రభుత్వపరంగా వెంటనే నష్టపరిహారం అందించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆద్వర్యంలో నాయబ్ తహసీల్దారు పార్థసారథి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని గ్రామాలలో అనువైన ప్రదేశాలలో ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే నష్టపోయిన రైతుల నుండి నాణ్యత సాకుతో తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్, తాడవేణి రవి, మెడిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## యాక్టివిటీ పుస్తకాన్ని ఆవిరిష్కరించే ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల ఐఎంఎ భవన్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల ఆద్వర్యంలో జగిత్యాల ఐ ఎం ఏ ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డ్ యాక్టివిటీ రిపోర్ట్ ఆఫ్ 2024 25 ఎంపికైన సందర్భంగా యాక్టివిటీ రిపోర్ట్పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, ఐ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి సెంటర్ కమిటీ మెంబెర్డా.అశోక్ ఈ కార్యక్రమంలో డా.గురువారెడ్డి ఐ ఎం ఏ జగిత్యాల అధ్యక్షులు డా.హేమంత్,సెక్రటరీ డా.శ్రీనివాస్ రెడ్డి,ఫైనాన్స్ సెక్రటరీ డా.సుధీర్ కుమార్,జగిత్యాల ఐ ఎం ఏ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## విధుల్లో ఐకేపీ నిరక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

**◆ఐకేపీ కొనుగోలు కేంద్రం రద్దు ◆పాక్స్‌కు అప్పగింత**

చిగురుమామిడి, ప్రభాత వార్త:




చిగురుమామిడి మండల కేంద్రం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున సందర్శించిన కలెక్టర్ రైతులను కేంద్రంలో సమస్యల గురించి అడిగినప్పుడు కేంద్రం నిర్వాహకులు తమకు టార్పాలిన్లను ఇవ్వడం లేదని చెప్పడం తో వాటి గురించి విచారణ చేయగా 22 టార్పాలిన్లను ఒక ఇంటిలో రహస్యంగా నిల్వ చేసి రైతులకు వర్షాలు కురిసే సమయంలో కూడా పంపిణీ చేయడం లో నిరక్ష్యం వహించిన పీపీసీ ఇంచార్జి ప్రధాన లోపంగా పరిగణించి ఇందులో ఐకేపీ సీసీ కూడా పీపీసీ ని పర్యవేక్షించడం లో విఫలంగా భావించిన కలెక్టర్ ఐకేపీ ఏజెన్సీ (డీ ఆర్ డీ ఓ) పేరుతో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేస్తున్నట్లుగా ఉత్తర్వులు జారీ చేశారు. రద్దు అనంతరం వెంటనే ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పాక్స్ ఏజెన్సీ (సింగిల్ విండో) ద్వారా నడపటానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. దీంతో కొనుగోళ్లు సింగిల్ విండో ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నుండి ప్రారంభం అయినవి. టార్పాలిన్లు ఐకేపీ కొనుగోలు కేంద్రాలైన బొమ్మనపల్లి 29, చిగురుమామిడి 22, గాగిరెడ్డిపల్లి 10, ఇందుర్తి 29, కొండాపూర్ 10, ఉల్లంపల్లి 10, ఒగులాపూర్ 10 ఉన్నట్లు సమాచారం.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి దేవస్థానము కమిటీని ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.. చైర్మన్ గా బుర్ర కనకయ్య గౌడ్ కమిటీ సభ్యు లుగా. తూముల శ్రీనివాస్,పొట్ట శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, గడ్డం సుగుణ, పూజారి కోప్స న్ సభ్యులు శేషం శ్రీమంత్ చారి లను ఎండోమెంట్ అధికారులు సత్యనారాయణ శ్రీనివాస్‌లు చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మీ ్మనారాయణ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడి డెవలప్మెంట్ గురించి కమిటీ గ్రామంలో ప్రజలందరిని కలుపుకొని అభివృద్ధి చేయడానికి సహకరించాలని మాట్లాడడం జరిగింది, ఈసందర్భంగా అధికారులు కమిటీ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అమిర్, నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జేజేల సంపత్ ప్రధాన కార్యదర్శి సనగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పరశురాములు గౌడ్, ఎస్సీ సెల్అధ్యక్షులు పార్నంది కిషన్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదారి చరణ్ కుమార్,నాయకులు శివాలయం కమిటీ డైరెక్టర్స్ రావుల శ్రీనివాస్ గౌడ్, మారకొండ వెంకటేశ్వర్లు, దుర్గం మధునయ్య, సనగొండ నర్సింహా స్వామి... నాయకులు తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, పార్నంది దుర్గయ్య, కొయ్యడ సమ్మయ్య గౌడ్,గుంటి అయోధ్య, సుదగోని శ్రీనివాస్ గౌడ్, రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్, పార్నంది రాజయ్య, ప్రజలు తదితరులు పాలుగొన్నారు. ఈ సందర్భంగా చేర్మెన్, కమిటీ సభ్యులు మాట్లాడుచు మాకు సహకరించిన ఎల్ ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అందరికి మా కమిటీ ని ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# కంటి తుడుపు చర్యలు కాదు.. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి..

### ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి
### వరికి ఎకరాకు 25వేలు.. పత్తి పంటకు 50వేలు.. నష్ట పరిహారం చెల్లించాలి..

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** ఈ ఖరీఫ్ సీజన్ మొదలు నుండి అతివృష్టి, అనావృష్టిల నడుమ ఒక్కసారిగా మొంథా తుఫాన్ రాష్ట్రంపై కొరడ ఝులిపించడంతో రైతాంగానికి అపారనష్టం జరిగిందని, పరామర్శల పేరుతో కంటితుడుపు చర్యలు కాకుండా కష్టాల్లో ఉన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం హుజురాబాద్ మండలం జూపాక, రాంపూర్ గ్రామాల పరిధిలో జరిగిన పంటల నష్టాన్ని ఆయన పర్యటించి రైతులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు కన్నీంటి పర్యాంతం కాగా వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఆకాల వర్షాల వల్ల అన్నదాతలు ఆగమాగం అయితుంటే.. కన్నీళ్లు తుడవల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు కంటితుడుపు చర్యలుగా నష్టపరిహారం ఎకరాకు 10వేలు అందిస్తామని పలుచోట్ల అనడం వారి చిత్తశుద్ధి ప్రజలకు అర్థం అవు తుందన్నారు. ఒక్క హుజురాబాద్ నియోజకవర్గం లోనే హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో 30వేల ఎకరాలకు పైగా వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలు దెబ్బతిన్నాయని, ప్రాథమిక వ్యవసాయ అధికారులు అంచనాలు వేసారని ఆయన అన్నారు. మొదటి ప్రాథమిక





నివేదకగా వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలో 825 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే పంటలు దెబ్బతిన్నాయని నివేదికలు అందించడం సిగ్గుచేటన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 30వేల పైచిలుకు ఎకరాలలో పంటలు దెబ్బతిని నీట మునిగి కన్నీరు మున్నీరు అవు తున్నారని ప్రభుత్వం వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే నిర్వహించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుఫాన్ కారణంగా రైతులకు జరిగిన నష్టాన్ని నష్ట నివారణ కింద ప్రతి రైతుకు ఎకరాకు వరికి 25వేలు, పత్తి పంటకు 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందించే వరకు ప్రభుత్వంపై రైతాంగం పక్షాన పోరాటం చేస్తామన్నారు. పంటలు నేలరాలిన రైతన్నలను చూసి కాంగ్రెస్ నాయకులు కంటితుడుపు చర్యగా 10వేలు ప్రకటించడం భావ్యంకాదన్నారు. ఆరుగాలం కష్టించిన అన్నదాతలకు ప్రభుత్వం లిప్ సింపథీ కాకుండా చిత్తశుద్ధితో ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రపు నివేదికలు తయారు చేయకుండా క్షేత్రస్థాయిలో పంటనష్టం జరిగిన పంటలను సర్వే చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి రైతుకు ఇప్పటి వరకు బాకీ పడ్డ రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్‌లను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రతి కౌలు రైతుకు ఇప్పటి వరకు 76వేల రూపాయలు రుణమాఫీ రెండు లక్షలు, సన్నవడ్లకు క్వింటాల్‌కు 500 50వేల రూపాయల చొప్పున వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సింగిల్ విండో అధ్యక్షులు కొండాల్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి, కట్కూరి మల్లారెడ్డి, రవీందర్‌రావులతో పాటు రెండు గ్రామాల రైతులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెంట ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పాలకులు ప్రజలకు సేవకులం

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో..
### కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్ల ద్వారా ఎన్నిక కాబడ్డ ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులం అన్న విషయాన్ని మర్చిపోయి హుజురాబాద్ నియోజకవర్గం లో కొందరు యజమానుల్లా వ్యవహరిస్తున్నారని, ప్రజల పట్ల వైఖరి మార్చుకోవాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పాలకులు అంత సేవకులమని, ప్రజాసేవలో ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నామని తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎవరి కుటిల కుతంత్రపు మాటలకు మోసపోవద్దని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రతిపక్ష పార్టీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం మానవత దృక్పథంతో అందించే సిఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఎలాంటి జాప్యం వహించకుండా చేతికి వచ్చిన చెక్కులను వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని వారు, వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవాలని లబ్దిదారులకు ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు. తన కార్యాలయంలో 47లక్షల 62వేల రూపాయల విలువ గల 135 చెక్కులను ప్రణవ్ చేతుల మీదుగ స్వయంగా లబ్దిదారులకు అందజేసారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం ఆవిర్భావించిన పేదల పార్టీ అని, ఎల్లవేళల వారికి అండగా నిలవడం, వారి అభివృద్ధిని ఆకాంక్షించడం కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం అన్నారు. పలు వ్యాధుల బారినపడి ఆసుపత్రులలో చికిత్స కోసం అప్పులపాలైన పలువురు లబ్దిదారుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన 15మంది లబ్దిదారులకు 4లక్షల 68వేల రూపాయల చెక్కులు, హుజురాబాద్ రూరల్‌లో 10లక్షల 17వేల విలువ గల చెక్కులు, జమ్మికుంట పట్టణానికి చెందిన 12మంది లబ్దిదారులకు 3లక్షల 90వేల రూపాయల చెక్కులు,



జమ్మికుంట రూరల్‌కు చెందిన 14మంది లబ్దిదారులకు 6లక్షల 44వేల విలువ గల చెక్కులను, వీణవంక మండలానికి చెందిన 37మంది లబ్దిదారులకు 12లక్షల 50వేల విలువ గల చెక్కులను, కమలా పూర్ మండలానికి చెందిన 31మందికి 9లక్షల 92వేల విలువ గల చెక్కులను అందజేసారు. ఈ విలేకరుల సమావేశంలో కమలా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాం రావు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, నేరేళ్ల మహేందర్ గౌడ్, సొల్లు బాబు, సందమల్ల బాబు, మొలుగూరి సదయ్య, గంగాడి తిరుపతిరెడ్డి, సాహె బుహుస్సేన్, ఎక్కటి సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రఘుపాల్ రెడ్డి, వేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావులతో పాటు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆడపిల్లల జననాల విషయంలో ఎలాంటి తారతమ్యాలు తల్లిదండ్రులు చూపకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు అందరిని దూరంగా ఉంచాలని, ఎవరైనా అలాంటి అంశాలపై సహకరిస్తే కఠిన చర్యలు ఉంటావని అన్నారు. స్కానింగ్ సెంటర్ లపై ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేస్తూ రికార్డులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ సనా జవేరియా, డాక్టర్ పల్లవి, డాక్టర్ నాగనందిత, డాక్టర్ ప్రసాద్ రావు, పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఆపరేషన్ సింధూర్, ఆర్మీపై సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో భగ్గుమన్న బిజెపి శ్రేణులు.. దిష్టిబోమ్మ దగ్దం..



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశ ప్రజల సార్వభౌమ అధికారాన్ని కాపాడిన ఆపరేషన్ సింధూర్ అందులో పాల్గొన్న ఆర్మీ సిబ్బందిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై శనివారం భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ గాంధీచౌక్ వద్ద బిజెపి శ్రేణులు నిరసనలు వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబోమ్మను దగ్దం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని జిల్లా నేత కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఆపరేషన్ సిందూర్‌తో భారతదేశం అంటే అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన ఒక శక్తివంతమైన సైనిక సత్తా కల్గిన భారత గడ్డ అని, ప్రపంచ దేశాలు గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. దేశాన్ని, దేశ సైనికుల త్యాగాలను కించపర్చడం కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ నుండి గల్లీదాక అలవాటుగా మారిందని కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. " ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే " అనే రీతిలో మోదీ సర్కార్ పాలన దేశంలో జరుగుతుందని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జూబ్లిహిల్స్ జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి అపరేషన్ సిందూర్‌పై, ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలపై దేశం మొత్తం సిగ్గుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని దేశాన్ని, దేశ సైనికుల త్యాగాలను వారి పోరాటాలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కించపర్చిన పంథాలోనే సిఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని కృష్ణారెడ్డి ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్‌తో యావత్తు ప్రపంచానికి బారతదేశ శక్తి సామర్థ్యాలు అంటే ఎంటో తెలసొచ్చిందని సిఎం రేవంత్ రెడ్డికి తెలియకపోవడం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. ఆపరేషన్ సిందూర్ పహాల్గాం దాడి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ ప్రారం బించిందన్నారు. ఇందులో భారతదేశం సాదించిన విజయం ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. త్రివిధ దళాల దాడికి దాయాద్రి దేశంలో ఉగ్రమూకలు, ప్రధాన కార్యాలయాలు, వారి స్థావరాలన్ని నేలమట్టం అయ్యాయని కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశ త్రివిధ దళాల శక్తిని చూసి, నెవ్వరపోయాయన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరు అనే పేరులో దాడిలో తమ భర్తలను కోల్పోయిన మహిళల త్యాగాలకు నివాళి ఉందన్నారు. అలాంటి ఆపరేషన్ గురించి, ఇండియన్ ఆర్మీ గురించి రేవంత్ రెడ్డి కించపర్చే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బాంబేలాంటి సంఘటనలో కసబులాంటి తీవ్రవాదులు మారణహోమం సృష్టించిన, పార్లమెంట్‌పై దాడులు చేసిన ఏమిచేయలేని నిస్సాహాయ స్థితిలో ఉంటే నేడు కేంద్రంలోని మోది సర్కారు ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే అనే రీతిలో సమాదానం చెప్పిందని కృష్ణారెడ్డి కొనియాడారు. గతంలో జరిపిన సర్జికల్ స్ట్రైక్, నేటి ఆపరేషన్ సిందూర్‌లతో దాయాది దేశానికి తగిన గుణపాఠం చెప్పి మోదీ సర్కారు ప్రపంచ దేశాలకు దీటైన సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఇందులో ముఖ్యంగా ఇండియన్ ఆర్మీ శక్తి గురించి కాంగ్రెస్ నేతలకు తెలియకపోవడం వల్ల ఆజ్ఞానానికి, మూర్ఖత్వానికి నిదర్శ నమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై, ఆర్మీపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని జిల్లా బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఆవుల తిరుపతి, రాజేష్ ఠాకూర్, మండల అధ్యక్షులు సంపత్‌రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, హుజురాబాద్ పట్టణ అద్యక్షులు తూర్పాటి రాజులతో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత టాస్క్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువత పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినిష ఒడనాలాలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ కార్మికుల పరస్పర అవగాహన సదస్సు జయప్రదం చేయండి

### ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి యువ కార్మికుల పరస్పర అవగాహన సదస్సు జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని కార్మికులను కలిసి, అనంతరం సిఐటియు ఆఫీస్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై యువ కార్మికుల పరస్పర అవగాహన సదస్సును నేడు ఉదయం 10 గంటలకు ఆర్‌సిఓఎ క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సిఐటియు ఆల్ ఇండియా సెక్రెటరీ సుదీప్ దత్త పాల్గొంటారని, సింగరేణి యువ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, జె.గజేంద్ర, బి.రఘువరన్, జంగాపల్లి మల్లేష్, బొగ్గారం, శ్రీనివాస రావు, సిహెచ్.దేవేందర్, శ్రీకాంత్, శివ తదితరులున్నారు.

# ఈ నెల 7 నుంచి రాష్ట్ర స్థాయి ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు

- ◆ జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు
- ◆ డిసిపి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 7 నుంచి 9 వరకు 58వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వేల్పుల కుమార్, టి.లక్ష్మయ్య తెలిపారు. ఛాంపియన్ షిప్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో డిసిపి పుల్ల కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించి, పోటీలకు ఆహ్వానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 పురుషుల జట్లు, 10 మహిళా జట్లు పాల్గొంటాయని తెలిపారు. పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెటా సంఘం అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్, ఖోఖో సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ భూపెల్లి నారాయణ తదితరులున్నారు.

# హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఎంఆర్‌పిఎస్ ధర్మారం మండల నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ ఇరుగురాల మహేష్, కో కన్వీనర్ నెరువట్ల అభిలాష్, మండల ఇన్‌ఛార్జి ముద్దునాల మల్లేశం, ఎఎంసి డైరెక్టర్ కాంపల్లి రాజేశం, చొప్పదండి మల్లేశం, కాంపల్లి పోశయ్య, తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్, నేరువట్ల మల్లయ్య, రాజయ్య, ఎదుల్ల ప్రభాకర్ తదితరులున్నారు. ఈ సందర్భంగా గన్ పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడని అన్నారు. ఈ ఘటనలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన న్యాయవాది రాకేష్ శర్మను అరెస్ట్ చేయకపోవడం సిగ్గు చేటని అన్నారు. కేవలం కుల దురహంకారంతో ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై బిజెపి, ఆర్ఎస్ఎస్సే కారణమని తెలిపారు.

# 6న గోదావరి మహా హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలంలోని గోలివాడలో ఈ నెల 6న గోదావరి మహా హారతి నిర్వహించనున్నట్లు గోదావరి హారతి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ తెలిపారు. అంతర్గాం మండల కేంద్రంలోని రామాలయంలో మొదటగా శ్రీరామచంద్రమూర్తి కటాక్షం లభించడం కోసం స్వామివారి సన్నిధిలో నేరేడుగొమ్ము నరసింహా చారి పూజా, ఆది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గోదావరి మహా హారతి కార్యక్రమ పోస్టర్‌ను కరపత్రాలను ఆవిష్కరించారు. గోదావరి మహా హారతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంద లోకనాథం, మాడ ప్రభాకర్ రెడ్డి, ఒల్లం మల్లేశం, మల్లారెడ్డి, అంజి బాబు, రాజేందర్, మల్లిక్, హరీష్, రాజు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి 15 కోట్లు నిధులు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పట్టణ అభివృద్ధికి గాను మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని, అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడిపోయిందన్నారు 15 కోట్ల నిధులతో పట్టణంలో ఇంటర్నల్ రోడ్లు, జెంక్షన్ లు,డ్రైనేజీలు, కల్వర్టులు, విలీన గ్రామాల అభివృద్ధికి వెచ్చించనున్నట్టు చెప్పారు. నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని, మరిన్ని నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే అన్నారు.

## లేబర్ కోడ్‌లతో కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్న కేంద్రం

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి యాజమాన్యానికి కట్టుబానిసలుగా చేసే కుట్రలు చేస్తుందని సిఐటియు నాయకులు ఎన్.బిక్షపతి అన్నారు. రామగుండంలోని సిఐటియు అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్‌లో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎన్.బిక్షపతి, కోశాధికారి ఎం.రామాచారి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుంగపిండి మల్లేష్ పాల్గొని మాట్లాడారు. 4 లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్యామల హనుమంతు, ప్రధాన కార్యదర్శి గుండు కనకయ్య, కోశాధికారిగా అంకమ్మ రాజు, గౌరవ అధ్యక్షులు తుంగ పిండి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై.సత్యనారాయణ, యూనియన్ సలహాదారుడిగా డి.భగవంత్, ఉపాధ్యక్షులు టి.అంజయ్య, ఆదినారాయణ, బి.కొమురయ్య, ఎండి.రఫిక్, సహాయ కార్యదర్శులుగా టి.వేణు, ప్రశాంత్, ధర్మేందర్, కమిటీ సభ్యులుగా టి.నాగరాజు, కె.గణేష్, ఎస్.రమేష్, జి.లక్ష్మణ్, పి.కుమార్‌లను ఎన్నుకున్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కమిషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త

వానరాల దాడిలో గాయపడిన మల్లేశం బాధితుడిని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరామర్శించారు. శుక్రవారం కోతులు ఒకేసారి మూకుమ్మడిగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న ఎల్లె మల్లేశం పై దాడి చేసి తీవ్రంగా గాయ పరచగా, కమిషనర్ బాధితుడిని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోతులను బయటికి తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.



# ప్రభుత్వానికి మద్యం మీద ఉన్న మక్కువ రైతుల మీద లేదు

దాన్యంపై ఆంక్షలు లేకుండా తూ్కాక జరపాలి

బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం

**మల్యాల, ప్రభాత వార్త** రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న ఆసక్తి రైతుల పండించిన ధాన్యం కొనుగోలు తూకాలపై లేకపోవడం దురదృష్ట కరమని మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు, వరి కోతలు ప్రారంభమై నెలరోజులు గడిచిన ఇంతవరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం కు ఎదురుచూపులు దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం అని ఘాటుగా విమర్శించారు, అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే ఆదుకోవాలనే సోయి కూడా లేదని మంత్రులు జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో బిజీగా ఉన్నారని ఆరోపించారు, రాష్ట్రంలో మద్యం షాపులకు రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసి ఆశావాహుల నుండి ఆదాయం పొందడం కోసం గడువు పొడిగించిన ప్రభుత్వం రైతులు పండించిన పంటలను నెల రోజుల ముందే కోతకు వస్తుందని ఊహించి కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఒకవేళ రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ధాన్యాన్ని తూకం వేయించి తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు, తాలు ,ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ మేరకు



శనివారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ,. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్, .ముదిగంటి రాజు. నాయకులు బోట్ల ప్రసాద్. కటకం లత. అవుదుర్తి రమ. బూరుగుపల్లి అనిల్. కోన శ్రీనివాస్. గడ్డం నాగరాజ్. పొనుగంటి గౌతం. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. కె ల్లిటి రమేష్. రు త్రకిషన్. గుండేటి గంగారం. రాఘవేంద్ర. నక్క ఆనందం. పరమేష్. సంకీర్త్. తిరుపతి. సంఘ శంకర్. కందుల వినోద్. చందు. భరత్. కుసుమ సాయి. వకలభరణం మౌర్య. పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలపై ఇంత నిరక్ష్యమా..?

ముందే హెచ్చరించిన వార్త కథనం

మొదలైన తొలగింపు చర్యలు



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రం పరిసర ప్రాంతాలలో రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏ పుగా పెరిగి రోడ్డు కనబడకుండా పోవడంతో ఎదురుగా ఏ వాహనం వస్తుందో గుర్తించని పరిస్థితి ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తూ శుక్రవారం "వార్త" దినపత్రికలో మల్యాల మండల కేంద్రమా? మారుమూల గ్రామమా? అనే శీర్షికన కథనం ప్రచురించగా, శనివారం రోజు మల్యాల శివారులోని తాటిపల్లి మార్గంలో ఆర్టీసీ బస్సు స్కూటీ ఢీకొన్న సంఘటనలలో ఓ మహిళ తీవ్ర గాయాల పాలై న సంఘటన మల్యాల లో చర్చా నియాంశమైంది ,మండల కేంద్రంకు వచ్చేదారితోపాటు, ఇక్కడి నుండి గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలన్నీ చెట్లపొదలు తో నిండుకొని ఉన్నాయి, రోడ్డు మార్గంలో ఇరువైపులా పిచ్చి మొక్కలు రోడ్డును ఆనుకొని ఉండడంతో ఎదురుగా వచ్చే వ్యక్తులను వాహనాలను కూడా గుర్తుపట్టలేని పరిస్తితి నెలకొనగా, వీటిని తొలగించాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు,



దీంతో రోడ్డు వెంబడి వాహనదారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని తమ వాహనాలు నడుపుతున్నారు, రోడ్డు దిగితే ఏం ప్రమాదం జరుగుతుందో అనుకుంటే రోడ్డు మీదుగా వెళ్తే మరో ప్రమాదం సంభవించేలా ఈ రోడ్లు మారాయి, శనివారం జరిగిన సంఘటన కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు, ముందే రోడ్డుకు ఇరువైపులా చెట్లపొదలు ఆపై మూలమలుపు ఆకస్మాత్తుగా బస్సు రావ్వడ ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు, అధికారుల నిర్లక్ష్యానికి అమాయకులు బలిదాక తప్పదని పలువురు విమర్శిస్తున్నారు, మొదలైన పిచ్చి మొక్కల తొలగింపు చర్యలు""""""ఇదిలా ఉండగా రోడ్డు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలను, చెట్ల పొదలను సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వదిలేసినప్పటికీ, మల్యాల గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగింపు చర్యలను చేపట్టారు, తారు రోడ్డు ఆర్ అండ్ బి ఆధీనంలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల గత్యంతరం లేక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోనే ఈ తొలగింపు పనులను ఈవో శ్రీకాంత్ జరిపిస్తున్నారు, ఈ మేరకు తాటిపల్లి రోడ్డులో ఇరువైపులా మూల మలుపులు వద్ద చెట్లపొదలను తొలగింప చేశారు,

# మల్యాల లో నిద్రపోతున్న నిఘా నేత్రాలకు మరమ్మత్తులు

వార్త కథనానికి స్పందించిన మల్యాల ఈవో శ్రీకాంత్

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనిచేయక పోవడం వల్ల ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారని గత నెల 25న "నిద్రపోతున్న నిఘా నేత్రాలు" శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మేజర్ పంచాయితీ ఈవో సంగ్నే శ్రీకాంత్ స్పందించారు, ఈ మేరకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఈవో శ్రీకాంత్ టెక్నీషియన్ ను పిలిపించి వాటిని పరిశీలించి మరమ్మత్తు పనులను చేపట్టారు, దీంతో తాటిపల్లి, సర్వాపూర్ రోడ్డు పాటు తూర్పు వాడ ,ప్రధాన రోడ్డు ప్రాంతం, ముఖ్య కూడళ్ళు , మూలమలుపులు , పలు వీధులు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు సరిచేసి వాటి లైనలను మరమ్మత్తు జరిపిస్తున్నారు, ఇప్పటివరకు 13 చోట్ల కెమెరాలను వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని గ్రామపంచాయతీ కి అనుసంధానం అనుసంధానం చేసినట్లు ఈ ఓ శ్రీకాంత్ చెప్పారు , అంతేకాకుండా త్వరలోనే తెగిపోయిన లైనలను ఆగిపోయిన సీసీ కెమెరాలను గుర్తించి మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు, అంతేకాకుండా, పట్టణంలో మారుమూల వలు వార్డులలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు గాను ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు,



# మల్యాలలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మల్యాల , ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆపరేషన్ సింధూరిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి శ్రేణులు శనివారం రాత్రి మల్యాల అంగడి బజార్లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గుండేటి గంగారం, బొమ్మన పరమేశ్వర్ , పొన్నగంటి గౌతం, నక్క ఆనందం పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

## వయోజన విద్యతో మహిళలను అక్షరాస్యులుగా మార్చాలి



**మల్యాల, ప్రభాతవార్త** మండలంలో ని మహిళా గ్రూపు సభ్యులందరికీ వయోజన విద్యా కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు అన్నారు, శనివారం ఆయన మండల కేంద్రంలోని సెర్ప్ సమావేశ మందిరంలో ఏర్పడి చేసిన గ్రామ మహిళా సమాఖ్య కార్య నిర్వహణకులకు,వివోఏలకు నిర్వ హించిన సమావేశంలో మాట్లాడారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోజన విద్య కార్య క్రమాన్ని అమలు చేయుటకు బాధ్యత చేపట్టా లన్నారు, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ నిరక్షరాస్యులను అందరినీ అక్షరాస్య లుగా తీర్చిదిద్దె బాధ్యత తీసుకోవాలని సూచించారు, కార్య క్రమంలో ఐకెపి ఏపీఎం దేవరాజ్, సీసీలు కృష్ణమోహన్ ,మల్లేశం, గంగ రాజా, అశోక్ కార్యా లయ సిబ్బంది లక్ష్మణ్, సరిత మండల సమాఖ్యపాలకవర్గ సభ్యులు శిక్షణ సీఆర్పీలు అనిత, కౌసల్య పాల్గొన్నారు

## ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలి



**మల్యాల, ప్రభాతవార్త** వరి ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత నాణ్యత ప్రమాణాల తో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే ఇబ్బందులు ఉండవని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, శనివారం మండలం లోని తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ వసంత ,ఏపిఎం దేవరాజు తో కలిసి ప్రారంభించారు, ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులు మళ్లీ ఇబ్బందులు పడకుండా పూర్తిగా ఆరబెట్టిన వరి ధాన్యం కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అంద జేస్తున్న కనీసం మద్దతు ధర పొందాలని సూచించారు, కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకులు రాణి, ఐకెపి సీసీ గంగరాజు, ఏ ఈ ఓ శ్రీనివాస్ బి ఓ ఏ లు కొనుగోలు కేంద్రాల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు

## రైతుకు అధిక దిగుబడినిచ్చిన జేజిఎల్ వరి వంగడం

**మల్యాల, ప్రభాతవార్త** ఎటువంటి చీడపీడలు లేకుండా జి జి ఎల్ 24423 వరి వంగడం అధిక దిగుబడులు ఇచ్చిందని పొ లాస వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ శాస్త్రజ్ఞులు అధికారులు తెలిపారు, శనివారం మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో తీపి రెడ్డి రమేష్ రెడ్డి అనే రైతుకి అందజేసిన వరి వంగడం క్షేత్రాన్ని పొలాస శాస్త్రజ్ఞులు, వ్యవసాయ అధికారులు సందర్శించారు, ఈ సందర్భంగా రైతు పొలంలో వేసిన వరివంగడం కోతకు వచ్చే దశకు వచ్చిందని ఈ పొలంలో ఎటువంటి చీడపీడలు లేకుండా మంచి దిగుబడి వచ్చిందని, అంతేకాకుండా పొలంలో బెల్లులు లేకుండా తీమ 12 శాతం వరకు వచ్చేవరకు ఎండబెట్టి మళ్లీ వచ్చే యాసంగి కి విత్తనం గా రైతులు వాడుకోవాలని ఈ సందర్భంగా రైతుకు సూచించారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ శాస్త్రవేత్తలు సుమలత ,స్వాతి, స్పందన కే, స్వాతి, ఏఈఓ శ్రీనివాస్ తో పాటు రైతులు కనకట్ల జలంధర్ రాజలింగం పాల్గొన్నారు,

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

◆ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

◆జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ నిరసన

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ వేములవాడ తెలంగాణ చౌక్లో తెలిపారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన




విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ నుండి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కదారి శివ, నాయకులు సాయికుమార్ , నందిని , నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

చందుర్తి నవంబర్ 1 ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో శనివారం దగ్ధం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూరం గురించి దుర్భాషలాడడం బాధాకర మన్నారు. ముఖ్యమంత్రి అనే స్థాయి మరిచి రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడడం తన స్థాయికి తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి వ్యతిరేక పార్టీ పాకిస్తాన్ కు అనుకూల పార్టీగా రేవంత్ రెడ్డి మారాడన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి పార్టీని విమర్శిస్తే సహించేది లేదన్నారు. బిజెపి పార్టీ నాయకులు పోలీసుల కనుగప్పి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి పేరుక గంగరాజు యువ మోర్చా మండల అధ్యక్షుడు రాజశేఖర్ , కిసాన్ మోర్చా మండలం అధ్యక్షుడు చింతకుంట సాగర్ నాయకులు చినుముల హనుమయ్య చారి,మట్కాం మల్లేశం,బండెల వెంకటేష్, బోరగాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములవ్వాలి

ప్రభాతవార్త కొనరావుపేట

సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని విమెన్ ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ రోజా అన్నారు. శనివారం కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థులకు నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్, ఫోక్ లలో పట్టుపడితే నాన్ బెయిలేబుల్ కేసులునమోదవుతాయని సూచించారు. విద్యార్థులను, యువతి, యువకులను కేంద్రంగా డ్రగ్స్ అలవాటు చేస్తూ వారితో సరఫరా చేపిస్తున్నట్లు అనేక కేసులునమోదవుతాయని, అందుకే విద్యార్థులు అప్రమత్తమై డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందని వెల్లడించారు. తాత్కాలికమైన ఆనందాల వైపు వెళ్లకుండా శాశ్వతంగా ఉండే ఆనందాలు వారికి, వారి కుటుంబానికి పేరు తెచ్చే విధంగా ఉండే పనులు చేయాలని సూచించారు.డ్రగ్స్ కు ఆకర్షితులయితే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగించిన వారు సరఫరా చేసినవారి సమాచారం తెలిస్తే 1908కి, అమ్మాయిలను వేధిస్తే 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ శివకుమార్




రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులకు డ్రగ్స్, ఫోక్సో వంటి అంశాలపై అవగాహనకల్పించాల్సిన అవసరం ఉందన్నారు ఇకముందు కార్యక్రమాల్లో విద్యార్థులే వీటి మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలపడం జరిగింది. విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మంద, కౌన్సిలర్ భార్గవి కేశవర్కర్ సాయి ప్రసన్న కళాశాల అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



హైదరాబాదులో జరిగే వారి నిరసన కార్యక్రమానికి రుద్రంగి మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బి.ఆర్ గోవా పై జరిగిన దాడిని నిరసిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృదినములో హైదరా బాదులో జరిగే నిరసన కార్యక్రమానికి రుద్రంగి మండలం నుండి భారీగా తరలి వెళ్తున్నామన్నారు.గవాయి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని సుమోటుగా కేసు నమోదు చేయాలని లేని పక్షంలో ఆందోళనలో ఉధృతం అవుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కట్కూరి దాసు సింగారపు గంగాధర్,దయ్యాల పెద్దులు, చిట్టిపాక నర్సయ్య,దయ్యాల రమేష్,కట్కూరి స్వామి,దయ్యాల ప్రసాద్, గణేష్,లింగాల రోహిత్, సింగారపు గంగారం,దయ్యాల విజయ్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు..

## వేములవాడలో అక్రమ ఇసుక రవాణాలో కొత్త ఆలోచన

◆ఎడ్లబండిపై ఇసుక రవాణా

◆ఒక్క లోడ్కు వేయి రూపాయలు తీసుకుంటున్న వైనం

◆అటువైపు చూడని రెవెన్యూ అధికారులు

◆చర్యలు తీసుకుంటామన్న టౌన్ సీఐ వీరప్రసాద్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ పట్టణంలోని మూలవాగు లోనుంచి ఇసుక అక్రమ రవాణా కొత్త రీతిలో సాగుతోంది. ఆధునిక వాహనాల బదులు వేములవాడ కొందరు ఎడ్ల బండ్ల నే వాహనాలుగా మార్చుకుని అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్క ఎడ్లబండి లోడ్కు సుమారు వేయి రూపాయలు తీసుకుంటున్నట్లు సమాచారం.ప్రభుత్వ అనుమతులు లేకుండానే మూల వాగులోనుంచి ఇసుకను రవాణా చేస్తుండటంతో ఈ ఘటన వేములవాడలో చర్చనీయాంశంగా మారింది. పట్టపగలే స్వేచ్ఛగా కొందరు ఎడ్ల బండి పై ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు అటువైపు చూడటంలేదు. ఈ విషయంపై టౌన్ సీఐ వీర ప్రసాద్ ను వివరణ కోరగా అనుమతులు లేకుండా మూలవాగు నుండి ఇసుక తరలించడం చట్ట విరుద్ధమని ఇలా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

ప్రభాతవార్త కొనరావుపేట



భారతీయ జనతా పార్టీ కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశాన్ని అవమానిస్తూ ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇదే గతి పడుతుందని దేశం కోసం ధర్మం కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీ అని రాష్ట్రానికి సీఎం అయి ఉండి అనుచిత వాక్యాలు మాట్లాడడం హిందువులను కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జింక వెంకటి మోత్కమోహన్ దుర్గము తిరుపతి మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ చల్ల జితేందర్ రెడ్డి గుండ శ్రీకాంత్ మల్లవేని విజయ్ తాళ్లపల్లి సుమన్ శ్రీనివాస్ వీరమల్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడ రాజన్నకు జరిగే పూజలు.. నివేదనలో అపచారం జరుగుతుంది

జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ

వేములవాడ టౌన్, ప్రభాతవా

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీస్వామివారికి జరిగే పూజల్లో, మహా నివేదన పట్ల అపచారం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ



ఆరోపిస్తున్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ, ఇటీవల విజయ యాత్రలో భాగంగా వేములవాడకు వచ్చిన శృంగేరి పీఠాధిపతి చేసిన సూచనలను తుంగలో తొక్కారని , ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా స్వామివారి మహా నివేదన తయారు చేస్తున్నా కూడా అధికారుల్లో చలనం లేదని విమర్శించారు. కట్టెల పొయ్యిమీద వండాల్సిన మహా నివేదనను సిలిండర్లపై వంట చేస్తున్నారని,ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

◆ ప్రకృతి వైపరీత్యాలతో రాజకీయం తగదు

◆మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న

మంథని ప్రభాతవార్త:

రైతుల కోసం రైతుల పండగ పిలిచేది ప్రజా ప్రభుత్వం అని అదేవిధంగాప్రకృతి వైపరీత్యాలతో రాజకీయం చేయడం తగదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు .శనివారం మంథని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే వ్యవసాయ మార్కెట్ లో పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి తరం కాదు ముందస్తు చర్యలలో భాగంగా మార్కెట్ లో రైతులకు కావలసినటువంటి ధాన్యం తడవకుండా కవర్లు అందుబాటులో సిద్ధం చేశామని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులు వరి వేస్తే ఉరి అని కేసిఆర్ బహిరంగంగానే తెలిపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఒక గింజ కోత లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు త్వరితగతిన డబ్బులను వారి అకౌంట్లో జమ చేయడం ద్వారా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి విషయంలోనూ మంత్రి శ్రీధర్ బాబును ముందు పెట్టి మాట్లాడడం తగదని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నియోజక వర్గానికి, రాష్ట్రానికి అభివృద్ధిలో ముందు ఉంచాలని కష్టపడుతున్నట్లు వారు గుర్తు చేశారు. అన్ని కులాలకు సంఘ భవనాలు, గాని కమ్యూనిటీ హాల్లో కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. రైతులకు



అకాల వర్షాల దృష్ట్యా రెండు కొత్త బాయిలర్లను తీసుకోవడం జరిగింది వాటిని త్వరలోనే ట్రాన్స్ఫారం ఫీడ్ చేసి వాటిని వాడుకలోకి చేసుకుంటామని వారు తెలిపారు. వాటి ద్వారా రైతులు త్వరితగతన వడ్లను ఆరబెట్టుకొని ధాన్యాన్ని మార్కెట్ కొనుగోలు చేస్తుందని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాకు రెండు నుండి ఐదు కిలోల కోత విధించడం జరిగిందని, అదే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన దానికి బోనస్ లు అందజేస్తున్నామని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మిల్లర్లు దళారులు కుమ్మక్కై రైతులను మోసం చేశారని తద్వారా రైతు చాలా నష్టపోవడం జరిగిందని, ఇవన్నీ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతోనే ఖానాపూర్ అన్ని విధాల అభివృద్ధి

◆ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంత్రి శ్రీధర్ బాబుతోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం ఖానాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతి భవన నిర్మానానికి గానూ రూ.20లక్షలు మంజూరయ్యాయని అయన తెలిపారు. అంతేగాకుండా ఎల్ మడుగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం లో భాగంగా ఖానాపూర్ పిడబ్ల్యు రోడ్ నుంచి రుద్ర పాదాల వరకు రూ.7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. భూమి పూజ కార్యక్రమాని కి వచ్చిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను మాజీ ఎంపిపి నారమల్ల లక్షి ౹ ్ర రాజం, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నారమల్ల లక్షి ౹ ్ర



రాజం ను నాయకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట సుధాకర్, నాయకులు బాస అశోక్, మంథని సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు పెగడ రాజు, ఉపాధ్యక్షుడు జంజర్ల శ్రావణ్ కుమార్,మాదరి వెంకటేష్, జంజర్ల చందర్, రాదారపు కోటేష్, సంగెం గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మైదంబండ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ఎన్నికల ఇన్‌చార్జి బియ్యని శివ కుమార్ శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బియ్యని రాజేందర్, ఉపాధ్యక్షులుగా కలవేన కుమార్, ప్రధానకార్యదర్శిగా గాదం నాగరాజు, కార్యదర్శిగా కండె శేఖర్, కోశాధికారిగా పొన్నం హరీష్, అధికారప్రతినిధిగా కొంక విష్ణు, ప్రచార కమిటీ కన్వీనర్‌గా పందుల ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎర్రం రవీందర్, పొన్నం సురేష్, బూడిద కుమార్, కండె ఓదెలు, ధార శ్రీరామ్, ఎర్రం మహేందర్, నంది బన్నీ, పందుల మహేందర్, దాసరి ప్రవీణ్, పుట్ట మహేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మైదంబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాజబాబు తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:





మండల కేంద్రంలోని పాండవుల గుట్ట వద్ద నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. వేద పండితులు హోమగ్రత నిర్వహించగా భక్తులు హోమంలో పాల్గొన్నారు. ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు

# మంథని వార్త

# ఎస్‌టియు మండల అధ్యక్షునిగా రాజశేఖర్

మంథని ప్రభాతవార్త :



ఎస్‌టియు మంథని మండల అధ్యక్షునిగా ములకల్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మంథని పట్టణంలో ఎస్ టి యు టిఎస్ మండల కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షుడు ఈదులపల్లి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ టి యు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. మండల శాఖ అధ్యక్షునిగా ములకల్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మడ్డి రాజు, జిల్లా కౌన్సిలర్లు గా శేషాద్రి, భోగే చంద్రశేఖర్, కిన్నెర శ్రీనివాస్, బడుగు నరేష్ లు ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఓడ్నాల సహేందర్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# భారీ వర్షాలకు కూలిన పెంకుటిళ్లు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏరువ రాజేశంకు చెందిన పెంకుటిళ్లు భారీ వర్షాలకు కూలిపోయింది. మొంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాజేశంకు చెందిన పెంకుటిళ్లు పూర్తిగా నాని మద్దయ్యి ఒక్కసారి కుప్పకూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెంకుటిళ్లు కూలిపోవడంతో ప్రమాదం తప్పింది. తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు రాజేశం వేడుకున్నారు.

# ఆర్టీసీ డిపో లో విజిలెన్స్ వారోత్సవ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఆర్టీసీలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవ సదస్సులో బాగంగా శనివారం మంథని డిపో ఆవరణలో విజిలెన్స్ వారోత్సవాలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ సిబ్బంది తో విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉపయోగించుకోవాలి

## జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. నరేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ రైతులకు సూచించారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచిత టీకా కార్యక్రమాలను నిర్వహిస్తుందనీ, కాబట్టి రైతులు తమ పశువులకు టీకాలు వేయడం వల్ల పశువులను ఈ వ్యాధి నుంచి కాపాడవచ్చున్నారు. మండలం లోని వెంగళాపూర్ గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్య క్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత 15 రోజులుగా మండలంలో జరుగుతున్న గాలుకొండ వ్యాధి నివారణ జీతాల కార్యక్రమాన్ని సంబంధించిన రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు గాలి కుంటి వ్యాధి సోకితే బాల ఉత్పత్తి తగ్గుతుందని వ్యాధి తీవ్రత అధికమైతే మరణించే



అవకాశం ఉందని రైతులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలన్నారు. 300 పైగా పశువులకి టీకాలు వేసినట్లు గొల్లపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవీందర్ తెలిపారు. ఎల్ఎస్ఏ రాజశ్రీ, రవి, శ్రీకాంత్, నిశాంత్, రమేష్, నరసయ్య, రైతులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో రాపల్లి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అలాగే తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ కొక్కుల జలందర్, రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్, ఇత్రాజపల్లి, ఇత్రాజపల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల వసతిగృహం సందర్శించిన జిల్లా విద్యాధికారి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని జిల్లా విద్యాధికారి కే రాము శనివారం సందర్శించారు. ఆదర్శ పాఠశాల వసతి గృహ సంరక్షకురాలు సుజాతను తొలగించాలని ఆదర్శ వసతి గృహ విద్యార్థినిలు శుక్రవారం రోజున నిరసన చేపట్టారు. ఈ ఘటనపై విద్యాధికారి రాము విద్యార్థినిలు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ కమిటీ సభ్యులుగా ఎంఈఓ చెరుకు రాజన్న, గొల్లపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి అనిత లను నియమించారు. వారు విద్యార్థినులు, సిబ్బందిని విచారించి వివరాలు తెలుసుకున్నారు. సంరక్షకురాలు విద్యార్థుల పట్ల, సిబ్బంది పట్ల అసభ్యత పదజాలంతో దూషించడం భోజన వసతులు సరిగా అందించకపోవడం గురించి వివరించినట్లు తెలిసింది. విద్యార్థినులను సిబ్బందిని విచారణ చేసిన అనంతరం వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేసినట్లు ఎం ఇ వో చెరుకు రాజన్న తెలిపారు. జిల్లా విద్యాధికారి వెంట జిల్లా కో ఆర్డినేటర్ సత్యనారాయణ, ఎస్ వో కొక్కుల రాజేష్ లు ఉన్నారు.

## సంరక్షకురాలు విధుల నుండి తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వసతిగృహం సంరక్షకురాలిని విధుల నుండి తొలగిస్తున్నట్టు జిల్లా విద్యాధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వసతి గృహ విద్యార్థినిలు శుక్రవారం సాయంత్రం సంరక్షకురాలిని తొలగించాలని నిరసన చేపట్టగా శనివారం మండల విద్యాధికారి చెరుకు రాజన్న ఆధ్వర్యం లో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు. నివేదికను పరిశీలించిన జిల్లా విద్యాధికారి గొల్లపల్లి ఆదర్శ పాఠశాల వసతిగృహం సంరక్షకురాలిని విధుల నుండి తొలగిస్తున్నట్టు శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## వారణాసిలో కన్నుల పండుగగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పవిత్ర వారణాసి క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల నడుమ, సంప్రదాయ సంగీత సప్తస్వరాలతో భక్తుల మనసులను పరవశింపజేసింది. శివపార్వతి దివ్య వివాహాన్ని స్మరించుకునే ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మికంగా ఆనందాన్ని ప్రసాదించింది. ఈ కార్యక్రమం వేములవాడ ఆలయ ప్రతిష్టను, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రతిష్ఠించింది. ఈ కార్యక్రమంలో ఈఓ రమాదేవి, ఎఈఓ బ్రహ్మన్న శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఉన్నారం భాస్కర్, స్థానాచారి నమిలికొండ ఉమేష్ తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్విని చేసుకోవాలని పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రాములపల్లి, ల్యాగలమర్రి రామ్ బద్రుని పల్లి, రాజారాంపల్లి, నామాపూర్, అయితుపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్య కొలుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ శనివారం ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తడిసిన వరి ధాన్యమును రంగు మారిన కూడా మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం రవివర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, విజయభాస్కర్, అంజి నాయక్, లింగంపల్లి మహేష్, నాయకులు కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు ,తిరుపతి ,కుమార్ పవన్ రెడ్డి ,మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, కట్ల సత్తయ్య, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ ,నీరటి రాజేందర్ రాజ్ కుమార్ ,కట్ల శ్రీనివాస్ ,దీకొండ మహేందర్, కాసవేని కుమార్, వెంకట్ రెడ్డి, మంద శ్రీనివాస్ గౌడ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి ,ఐకెపి సీసీలు శశి కుమార్ తిరుపతి స్వామి పలువురు నాయకులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని అగ్గిమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ. ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్న ఉద్దేశ్యంతో గ్రామానికి చెందిన కంకణాల దామోదర్, పాల జలపతి లు 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు (టీ షర్ట్, ప్యాంట్), ఐ డి కార్డ్స్ 27 వేలు రూపాయల విలువ గల దుస్తుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులకు సౌకర్యవంతమైన, ప్రొఫెషనల్ దుస్తులను అందించడంద్వారా క్రీడలపై మరింత దృష్టి పెట్టడానికి సహాయపడుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు క్రీడా దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేయడం పట్ల వారి దాతృత్వాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంకణాల స్వాతి దామోదర్, పాల జలపతి పద్మ, కొక్కు అంజి, గ్రామస్తులు కోలగాని నరేష్, రవి, వందిరి రాజన్న, సట్ట సురేష్, దారవేణి పోచయ్య, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యా యులు ఎల్లయ్య, సత్యనారాయణ, సంతోష్, లక్ష్మీ ప్రవతి, విజయ్ కుమార్, లక్ష్మీ నరాజం, జనుప తిరుపతి పాల్గొన్నారు.

## గొల్లపల్లి ఎంపీడీవోగా రవీందర్ రావు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి ఎంపీడీవో గా నీలగిరి రవీందర్ రావు, ఎంపీఓగా రాజ్ కిషన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో గా విధులు నిర్వహించిన రామ్ రెడ్డి అక్టోబర్ 30 వ తేదీన పదవి విరమణ పొందగా నూతన ఎంపీ డీవో గా మండల పరిషత్ ఆఫీసులో సూపరెండెంట్ గా విధులు నిర్వహి స్తున్న రవీందర్ రావు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. గొల్లపల్లి ఎంపీవోగా పనిచేసిన సురేష్ రెడ్డి బదిలీపై వెళ్లగా ఇన్చార్జ్ ఎంపీవో గా మండలంలోని శ్రీరాములపల్లిలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహి స్తున్న రాజ్ కిషన్ ఇంచార్జ్ ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తామన్నారు. కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో, ఎంపీవో ను కలిసి అభినందనలు తెలిపారు.

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినించుకోండి

### ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యోగి జానకి

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురిలో ఈనెల 15న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యోగి జానకి అన్నారు ధర్మపురి కోర్టులో శనివారం న్యాయవాదులు, పోలీస్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ కక్షిదారులు పగ, ప్రతీకారాలకు పోకుండా, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. కక్షిదారులకు ఇదొక మంచి అవకాశం అని, కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని, కొత్త జీవితాలను ప్రారంభించాలని సూచించారు. సివిల్ కేసులు, వివాహ కేసులు మోటార్ ప్రమాద , చెక్ బౌన్స్ తదితర కేసులను లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఆమె. సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుమ్మెన శ్రీనివాస్, రౌతు రాజేష్, జాజాల రమేష్, కలమడుగు కీర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

+ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

+హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్‌సీలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందు తున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్స హించాలని




పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.అనంతరం వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# అభయహస్తంపై ఆశలు

◆ఎనిమిదేళ్లుగా అందని పింఛన్

◆కంట్రిబ్యూషన్ తిరిగిచెల్లిస్తామని ప్రభుత్వ ప్రకటన

◆జిల్లాలో నాలుగు వేల మంది లబ్దిదారులు

ప్రభాత వార్త కోనరావుపేట

స్వశక్తి మహిళలకు సాధికారత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన అభయహస్తం పథకం ఆశలు రేకెత్తుతున్నాయి. అబిదారులకు పింఛన్ నిలిపి వేయగా, వారు చెల్లించిన కం ట్రిబ్యూషన్ డబ్బులు తిరిగి ఇస్తామని ప్రకటిం చినప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇటీవల అభయ హస్తం తిరిగి ఇచ్చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మహిళలు కంట్రిబ్యూషన్ డబ్బుల కోసంస్వశక్తిసంఘాల మహిళలకు సామాజిక భద్రత కల్పించేందుకు దివంగత ఉమ్మడి రాష్ట్ర సీఎం డాక్టర్ వైఎస్ యాంలో ప్రవేశపెట్టిన అభయహస్తంఖ పథకం కుట్రిబ్యూషన్ డబ్బులు చెల్లించాలని ప్రభుత్వం ప్రకటన చేయడంతో లబ్ధిదారులుఎదురుచూస్తున్నారు.




కోనరావుపే మాది కొనరావుపేట మండల కేంద్రం నేను గత కొన్ని సంవత్సరాల క్రితం అభయహస్తం పథకంలో కంట్రిబ్యూషన్ చెల్లించి లబ్ధిదారులుగా చేరాను మాకు అప్పుడు ప్రతి నెల పెన్షన్ వచ్చేది కానీ ఇప్పుడు రావడం లేదు అవి వివరాలన్నీ తీసివేశారని అంటున్నారు మేము కట్టిన కంట్రిబ్యూషన్ డబ్బులు అలాగే ఉన్నాయి మాకు తిరిగి చెల్లించాలి.

### ❖నిలిచిన అభయ హస్తం

ఉమ్మడి రాష్ట్రం వైఎస్సార్సీపీ అభయహస్త పథకం రాజన్న సిరిసిల్ల జిల్లాలో4007 మంది స్వశక్తి మహిళలకు ప్రతినెల 500 పెన్షన్ అందజేశారు కానీ2017 జనవరి నుంచి పింఛన్ నిలిపివేశారు. అప్పటినుంచి అబ్దిదారులు కొంతమంది. ఆసరా పెన్షన్ దరఖాస్తు చేసుకున్నారు కొంతమంది లబ్దిదారులు అభయ హస్త పెన్షన్ కు కట్టిన కంట్రిభూషణ్ తిరిగి చెల్లిస్తానని ప్రభుత్వం ప్రకటన చేసింది కానీ ఇప్పటివరకుచెల్లించలేదు.

### ❖జిల్లాలో అభయ హస్త లబ్దిదారుల వివరాలు

కొనరావుపేట 446బోయినపల్లి 517 చందుర్తి228 ఇల్లంతకుంట 532 గంభీరావుపేట 400 ముస్తాబాద్441 రుద్రంగి 100 సిరిసిల్ల 74 ఎల్లారెడ్డిపేట 273 వీర్నపల్లి 75 వేములవాడ 291 వేములవాడ రూరల్ 364 తంగళ్ళపల్లి 266 జిల్లాలోమొత్తం లబ్దిదారులు 4007

### ❖కంట్రీ భూష్యాన్ డబ్బులు కట్టాను

పని కాషావ్వ

### ❖ ప్రభుత్వం డబ్బులు తిరిగి చెల్లించాలి

దుర్గ లక్ష్మి

కొనరావుపేట అభయ హస్తం పథకంలో చేరితే పెన్షన్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉంటాయని చెప్పగా నేను నా వంతు కంట్రిబ్యూషన్ డబ్బులు చెల్లించాను నాకు పింఛన్ ప్రారంభం కాకముందే పథకాన్ని నిలిపివేశారు ఇన్నాళ్ల పింఛన్ లేదా డబ్బులు వస్తాయన్నారు మేము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

### ❖ ప్రభుత్వం నుండి రాగానే లబ్దిదారులకు అందిస్తాం

ఏపీఎం సరస్వతి

గతంలో అభయహస్తం పెన్షన్ కోసం స్వశక్తి మహిళలు కంట్రీ బ్యూషన్ చెల్లించారు వారి వివరాలన్నీ ప్రభుత్వానికి నివేదిక పంపించాము ప్రభుత్వం నుండి రాగానే లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తాం.

## అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను

# తనిఖీ చేసిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీ లించడంతోపాటు స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డులనువ రిశీలించారు. పో లీస్ స్టేషన్ పెం డింగ్ కేసు లపై సిపి ఆరా తీశారు.



## తూతూ మంత్రంగా సాగుతున్న పంట నష్టం సర్వే

### గ్రామాలలో తిరగరు.. పంట నష్టం సర్వే చేయరు

వివరాల సేకరణ పై అన్నదాతల ఆగ్రహం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో అకాల వర్షాల. కారణంగా పంటలు నష్టపోయి తీవ్ర ఆవేదనలో ఉన్న రైతాంగానికి తూ తూ మంత్రంగా సాగుతున్న మపంట నష్ట సర్వే పై మరింత నిరాశకు గురిచేస్తోంది, అంతేకాకుండా జగిత్యాల డివిజన్లోని అనేక గ్రామాలలో సంబంధిత అధికారులు పంట నష్టం పై సర్వేకు వెళ్ళక పోవడంతో అనేక మంది రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు వలన వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినప్పటికీ, నష్ట అంచనా సేకరణలో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై అన్నదాతలు మండిపడుతున్నారు దెబ్బతిన్న పంటల వివరాలను త్వరగా సేకరించి ప్రభుత్వానికి నివేదించాల్సి ఉన్న అధికారులు గ్రామాల్లో పర్యటించడానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి చాలా గ్రామాలలో ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికార సిబ్బంది కేవలం కార్యాలయాలకే పరిమితమై అంచనాలు రూపొందిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు వాస్తవంగా జరిగిన పంట నష్టానికి, అధికారులు నమోదు చేస్తున్న అంచనాలకు పొంతన ఉండడం లేదని రైతులు వాపోతున్నారు పైపై సర్వే వల్ల అర్హులైన రైతుల పేర్లు జాబితాలో నమోదు కావడం లేదని,నష్టం తక్కువగా అంచనా వేయడంతో నష్టపరిహారం అందదేమోనని బాధిత రైతులు ఆవేదన గురవుతున్నారు తక్షణమే ఉన్నతాధికారులు జోక్యంచ చేసుకొని పారదర్శకమైన, సమగ్రమైన సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రంలో అతిపెద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### విద్యతోనే సమాజంలో గుర్తింపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాష్ట్రంలో అతిపెద్ద డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు జగిత్యాల లోనే నెలకొల్పడం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యం లోజగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో రెండు అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూపిల్లలు ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యకు దూరం కాకూడదు అన్నదే ప్రభుత్వ ఉద్దేశం..పిల్లలకు మంచి దుస్తులు పోషక ఆహారం ప్రభుత్వం అందిస్తుంది..రాష్ట్రములోని అతిపెద్ద డబల్ బెడ్ రూం కాలని అర్బన్ హౌసింగ్ కాలని పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం చేయటం ఆనందదాయకం కానీ వసతులు కల్పన కొంత సమయం పడుతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు ప్రభుత్వం తో కలిసి పనిచేసి డిసెంబర్ లోనే 34 కోట్ల ను మంజూరు చేయటం జరిగింది అన్నారు. ఇంకా 859 ఇండ్లు మిగిలి ఉన్నాయి..అర్హులు అందరికీ డబల్ బెడ్ రూం ఇండ్ల ను పంపిణీ చేస్తామని అన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల కు ప్రజా వాణి లో దరఖాస్తు చేసుకొనే వారికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తే అధికారులకు ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు.అర్బన్ హౌసింగ్ కాలని లో మౌలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తున్న అన్నారు.తాగు నీటి ఇబ్బంది కలగకుండా 14 లక్షల లీటర్ల నీటి ట్యాంక్ నిర్మాణం చేయటం జరిగింది 15 లక్షలతో రోడ్లకు ఇరువైపుల లైటింగ్ పెట్టడం జరిగింది...జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.అర్బన్ హౌసింగ్ కాలని ను జగిత్యాల పట్టణంలో కలపడం జరిగింది గెజిట్ కూడా రావడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్ సిడిపిఒమమత మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ కోరే గంగమల్లు క్యాదసు నవీన్ తౌలిప్రేమ శ్రీనివాస్ పోతునుక మహేష్ ఆరుముల్ల పవన్ రామగిరి రమేష్ స్వామి ఖలీల్ రాజు గంగాధర్ అధికారులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వధించిన యువనేత కుంజా కుసుమంజలి, సూర్య

మంగపేట నవంబర్1, ప్రభాత వార్త.



ఇంచర్ల గ్రామం లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ములుగు వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ కుమారుడు వేదాంత్ చారి వివాహానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు కుంజా సూర్య, కుసుమంజలి కుటుంబ సామెతంగా హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో.జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ క్రరీ నాగేంద్రబాబు,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జంపయ్య, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అన్వేష్, పాల్గొన్నారు.

## అద్భుతమైన కట్టడం రామప్ప దేవాలయం

హైకోర్టు జడ్జిలు వేణుగోపాల్ రాజేశ్వరరావు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** అద్భుతమైన అపురూప కట్టడం రామప్ప దేవాలయం అని హైకోర్టు జడ్జిలు ఇవి వేణుగోపాల్ నామవరపు రాజేశ్వరరావులు అన్నారు శనివారం మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప శైవ క్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా దేవాలయ పూజారులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు దేవాలయం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ విశిష్టతను వివరించారు జడ్జీలు మాట్లాడుతూ రామప్ప దేవాలయంలో అద్భుతమైన శిల్పసంపద ఉందని శిల్ప సౌందర్యం కళాకృతులు ఆకట్టుకున్నాయని వివరించారు దేవదాయ శాఖ ఈవో జడ్జీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ములుగు భూపాలపల్లి జడ్జిలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు ఎటుర్నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, సిఐలు సురేష్ శంకర్ ఎస్సై చల్ల రాజు, ఈవో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, పురావస్తు, దేవదాయ, టూరిజం, శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు కోసం సర్వే

ప్రభాత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చెరుకూరు, చింతూరు, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ఏఈ అర్షద్ అహ్మద్ సమక్షంలో శనివారం సర్వే నిర్వహించారు. ఏక్కడైయితే ప్రజలు విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారో వారికి విద్యుత్తులై ఏర్పాటు చేయడం కోసం భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నిధుల నుండి మంజూరు చేయడం జరుగుతుందని విక్రాంత్ తెలిపారు. ఈ ఐదు గ్రామ పంచాయతీలలో సర్వే నిర్వహించి విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఆయన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాజవలి,నల్లగాసి రమేష్ యాదవ్, కురసం కృష్ణమూర్తి,కోరం పగిదయ్య,గొబ్బూరి రఘుపతి, తుమ్మ ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు



## ప్రేమ్ సాగర్ మరణం తీరని లోటు

ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య..


**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి లతా సాగర్ భర్త ప్రేమ్ సాగర్ మరణం తీరని లోటు అని



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు ప్రేమ్ సాగర్ శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించగా మండలంలోని నల్లగుంట గ్రామంలో భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళు లర్పించారు. ప్రేమ్ సాగర్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, నల్లగుంట మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సతీష్ గౌడ్ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 1:



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరి రామయ్య కుమార్తె నిహారిక !!తాండవ కృష్ణ వివాహ మహోత్సవ కార్యక్రమం శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరగగా ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా మాజీ జెడ్పి చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాసరెడ్డి, ఈసం రామ్మూర్తి, బి ఆర్ ఎస్ వి నాయకులు కొమరం సిద్దు, ఆలం సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ముగింపు కార్యక్రమం

విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 1:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం లో తేదీ: 27.10.2025 నుండి 01.11.2025 వరకు వారం రోజుల మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక మాట్లాడుతూ విద్యార్థులు వారం రోజుల్లో శిక్షణ కార్య క్రమంలో వివిధ రకాల నైపుణ్యాలు నేర్చుకోవడం జరిగిందని అన్నారు ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి ఎస్.కె అంజు మెహతాజ్ బికాం తృతీయ సంవత్సరం, రెండవ బహుమతి ఎన్ పూజిత ఎంపీసీ ద్వితీయ సంవత్సరం మరియు తృతీయ బహుమతి ఎన్ సాయిబాబు బికాం తృతీయ సంవత్సరం లకు బహుమతులు ప్రధానం చేశారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్ జి.అమూల్య మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణా తరగతులలో భాగంగా చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కనీస్ ఫాతిమ, హెచ్. రమేష్, మెంబర్స్ జీవవేణి, భారతి మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశాన్ని, దేశ సైనిక బలగాలను సీఎం అవమానించడం సిగ్గుచేటు.!

బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి దేశాన్ని, దేశ సైనిక బల గాలను అవమానించినట్లు మాట్లా డడం సిగ్గుచేటని బిజెపి పట్టణ అధ్యక్షులు రమేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మెట్ పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద దహనం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ దేశంపై దేశ సైనిక బలగాలపై అహంకార మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ నేత కేసిఆర్ ను గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టి ఫార్మ్ హౌస్ కు పరిమితం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే అహంకార ధోరణితో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి నీ కూడా... ప్రజలు కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడతారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేపైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కుడుకల రఘు, సుంకేట విజయ్, తోకల సత్యనారాయణ, జంగుల అనిల్ గౌడ్, బోడ్ల నాగేష్, కలిగోట శ్రీకాంత్, గోపనవేణి రమేష్ యాదవ్, మర్రి నందకిషోర్, రాజయ్య, శ్రీనివాస్, భాస్కర్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-- వొడితల ప్రణవ్





**కమలాపూర్, ప్రభాత వార్త:** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. కమలాపూర్ మండలం జూజునూర్ పల్లె గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి సహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భూ లక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండుగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు, కమలాపూర్ మండల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు